TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

వేలాది వ్యర్థమైన మాటలు వినటం కన్నా శాంతిని ప్రసాదించే మంచి మాట ఒక్కటి చాలు

- గౌతమ బుద్ధుడు

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 49 ఆదివారం, అక్టోబర్ 18, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## వయసు ఆధారిత ఆంక్షలు వద్దు




పిల్లల భద్రత, ఇంటర్నెట్ స్వేచ్ఛ రెండూ ముఖ్యమే: సుప్రీంకోర్టు

ఆన్‌లైన్ వేధింపుల నివారణకు కఠిన నిబంధనలు అమలు చేయాలి

## రష్యా చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్




- భారత్, చైనాలకు ఊరట..

ఉక్రెయిన్ తీవ్ర ఆగ్రహం



## బంగ్లాదేశ్ రిసార్టులో ఘోర అగ్నిప్రమాదం

- 10 మంది మృతి.. 9 మందికి గాయాలు
- మరికొందరి ఆచూకీ గల్లంతు

**ధాకా,అక్టోబర్ 17 :**బంగ్లాదేశ్‌లోని ప్ర ముఖ పర్యాటక ప్రాంతం కాక్స్ బజార్‌లో ఘోర అగ్నిప్ర మా దం చోటుచేసుకుంది. ఇనానీ ప్రాంతంలోని పటువార్టెక్ బీచ్ సమీపంలో ఉన్న ఓ సముద్రతీర విడిది కేంద్రంలో శనివారం తెల్లవారుజామున మంటలు చెలరేగడంతో 10 మంది

మిగతా2లో...

## రైతుల భూమికి భరోసా.. సాగునీటి ప్రాజెక్టుకు కొత్త ప్రతిపాదనలు!

● సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ ● పైపుల కాలువలతో 9,767 ఎకరాల భూమి ఆదా.. రూ.2,148 కోట్ల వ్యయం తగ్గించే అవకాశం



**హైదరాబాద్,అక్టోబర్ 17 :**రైతుల భూములను కాపాడటంతో పాటు సాగునీటి ప్రాజెక్టుల వ్యయాన్ని తగ్గించడం, ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు లేఖలు అందజేసి, సీతారామ ఎత్తిపోతల పథకంలో సాధ్యమైన ప్రాంతాల్లో పైపుల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. **రూ.2,148 కోట్ల వరకు ఆదా**సీతారామ ప్రాజెక్టు పంపిణీ కాలువలను పైపుల వ్యవస్థగా మార్చితే సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో

మిగతా2లో...



## విద్యార్థినులపై పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటు

- ప్రశ్నించే గొంతులను అణచివేసే కుట్ర జరుగుతోంది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,అక్టోబర్ 17 :** ప్రజాస్వామ్యం కోసం గొంతెత్తిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యార్థులను

మిగతా2లో...

## నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి

● ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులు ● రాష్ట్రంలో విద్యుత్ అవసరం 20 వేల మెగావాట్లు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,అక్టోబర్ 17 :** ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు పిలుపునిచ్చారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరమైన మేరకే వనరులను వినియోగిస్తూ వృథాను అరికట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బతుకమ్మ యువ చిత్ర నిర్మాతల పురస్కారాల ప్రదానోత్సవంలో భట్టి విక్రమార్క పాల్గొని విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా2లో...

## గోదావరి - కావేరి అనుసంధానం ముసుగులో మరో కుట్ర!

తెలంగాణ జల హక్కులకు ముప్పు కలిగించే ప్రయత్నాలు: హరీశ్‌రావు ఆందోళన

**హైదరాబాద్,అక్టోబర్ 17 :**గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టు పేరుతో తెలంగాణ నీటి ప్రయోజనాలకు నష్టం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ప్రాజెక్టు మార్గాన్ని పోలవరం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తోందని

మిగతా2లో...




## ప్రకృతి ఆరాధనే బతుకమ్మ

- తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్ 17 :** తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆడపడుచులంతా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వాన్ని

మిగతా2లో...

## పర్యాటక కేంద్రంగా ఎల్లమ్మ చెరువు

హుస్నాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

గాజు వంతెన, గుట్టను పర్యాటక ప్రాంతాలుగా

తీర్చిదిద్దుతాం: మంత్రి పొన్నం ప్రభాకర్




## క్లిష్ట పరిస్థితుల్లో బీజేపీకి విదేశీ నినాదమే ఆధారం!

- మోదీ పాలనలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు: పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



# వయసు ఆధారిత ఆంక్షలు వద్దు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 17 :** ఇంటర్నెట్ వినియోగించుకునే హక్కు పెద్దలతో పాటు పిల్లలకూ ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వయసును ప్రాతిపదికగా తీసుకుని ఇంటర్నెట్ వినియోగంపై పూర్తిస్థాయి ఆంక్షలు విధించడం సమంజసం కాదని పేర్కొంది. ఇలాంటి పరిమితుల వల్ల పిల్లలు రహ స్యంగా ఇంటర్నెట్‌ను వినియోగించే ప్రమాదం ఉందని, ఆన్‌లైన్‌లో వేధింపులు లేదా బెదిరింపులు ఎదురైనా తల్లిదండ్రులకు చెప్పేందుకు వెనుకాడే అవకాశం ఉందని అభిప్రాయపడింది.జస్టిస్ జె.బి. పార్ధీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్ సృజనాత్మక వ్యక్తీకర ణకు, సమాచార మార్పిడికి, విద్యాభ్యాసానికి ఉపయో గపడుతుందని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు, ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు ఆన్‌లైన్ వేదికలు ఎంతో సహాయపడు తున్నాయని తెలిపింది. అదే సమయంలో పిల్లలను ఆన్‌లైన్ లైంగిక వేధింపుల నుంచి రక్షించాల్సిన అవసరాన్ని ధర్మాసనం గుర్తుచే సింది. హానికరమైన సమాచారాన్ని గుర్తించి తొలగించడంలో సామాజిక మాధ్యమ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించా లని సూచించింది. పిల్లల ఖాతాల భద్రత కోసం ప్రత్యే కంగా 'బాలల భద్రతా విధానం' ప్రవేశపె ట్టడం మంచిదని అభిప్రాయ పడింది. చిన్నా రులకు ఇంటర్నె ట్ సదుపాయాన్ని పూర్తిగా నిరాకరించడం కాకుండా, వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. సురక్షితమైన డిజి టల్ వాతావరణం కల్పించేందుకు సామాజిక మాధ్య మాల్లో లైంగిక వేధిం పులకు సంబంధించిన సమా చారాన్ని తొలగిం చేలా కఠిన నిబంధనలు అమలు చేయాలని పేర్కొంది.

# పర్యాటక కేంద్రంగా ఎల్లమ్మ చెరువు

**సిద్దిపేట,అక్టోబర్ 17 :** హుస్నాబాద్ పట్టణంలోని చారిత్రక ఎల్లమ్మ చెరువును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చెరువుతో పాటు గాజు వంతెన, సమీపంలోని గుట్టను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టిన సుందరీకరణ పనులు, పండుగ ఏర్పాట్లను మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పర్యాటకం, విద్య, వైద్యం, క్రీడలు, రహదారులు, సాగునీటి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. పట్టణానికి కబడ్డీ అకాడమీతో పాటు ఈత కొలను కూడా మంజూరైనట్లు చెప్పారు.2007లో శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోయాయని, ప్రస్తుతం కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జరుగుతోందని వివరించారు. ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు.ఎల్లమ్మ చెరువు అభివృద్ధితో హుస్నాబాద్ ప్రాంతానికి పర్యాటకంగా మరింత గుర్తింపు రావడంతో పాటు స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఆరోగ్యంపై దృష్టి సారించాలి.. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి:**

**మంత్రి శ్రీధర్‌బాబు**

**వరంగల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం.. త్వరలో విమానాశ్రయం,**

**హనుమకొండలో ఐటీ టవర్**




**హనుమకొండ,అక్టోబర్ 17 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. వ్యాయామం, క్రీడలు, ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు.నాయిని విశాల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జాతీయ సాంకేతిక విద్యాసంస్థ నుంచి హయగ్రీవాచారి మైదానం వరకు జరిగిన ఈ పరుగులో 5, 10, 21 కిలోమీటర్ల విభాగాలను ఏర్పాటు చేశారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు.హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా వరంగల్ నిలుస్తోందని శ్రీధర్‌బాబు అన్నారు. వరంగల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. త్వరలో వరంగల్ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి, యువతకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూమికి భరోసా.. సాగునీటి ప్రాజెక్టుకు కొత్త ప్రతిపాదనలు!

(మొదటి పేజీ తరువాయి)

రూ.2,148.74 కోట్ల వరకు తగ్గింపు సాధ్యమవుతుందని మంత్రి అంచనా వివరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 6.74 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భూముల సేకరణతో రైతులకు ఇబ్బందులు కలగకుండా, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.**ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాల నివారణ**ఆయిల్‌పామ్ చెట్ల ఆకులు, కొమ్మలు విద్యుత్తు తీగలకు తగలడం వల్ల సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయని మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 11 కేవీ విద్యుత్తు లైన్లకు కవర్డ్ కండక్టర్లు, అవసరమైన చోట తక్కువ వోల్టేజీ లైన్లకు ప్రత్యేక కేబుళ్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొత్త, పాత తోటల్లో దశలవారీగా మార్పులు చేపట్టేందుకు రాష్ట్రస్థాయి ఉమ్మడి విధానం రూపొందించాలని కోరారు.**దుమ్ముగూడెం వద్ద నీటి నిల్వకు చర్యలు**దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో తాత్కాలికంగా నీటిని నిల్వ చేసి సుమారు ఒక టీఎంసీ నీటిని వినియోగించుకునే అవకాశాన్ని మంత్రి వివరించారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. దీనివల్ల సాగు, తాగునీటి అవసరాలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. **ఖమ్మం అభివృద్ధికి నిధులు కోరిన మంత్రి**ఖమ్మం నగరంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ, తాగునీటి పథకాలకు సంబంధించిన నివేదికలను ఆమోదించి నిధులు విడుదల చేయాలని మంత్రి కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే యాతాలకుంట టన్నెల్ పనులను త్వరగా పూర్తి చేసి సత్తుపల్లి, వేంసూరు, అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు.

## నీరు, విద్యుత్ పొదుపుగా వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రంగా ఉండేదని, ప్రస్తుతం అందుకు భిన్నంగా వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు చలి నుంచి రక్షించుకునేందుకు జాగ్రత్తలు తీసుకునేవారని, ప్రస్తుతం వేడి నుంచి కాపాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో నీరు, విద్యుత్ వంటి కీలక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం అవసరమని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ అవసరం 20 వేల మెగావాటాలకు చేరిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. నీటిని కూడా వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించాలని పిలుపునిచ్చారు.

## క్లిష్ట పరిస్థితుల్లో బీజేపీకి విదేశీ నినాదమే ఆధారం!

**హైదరాబాద్, అక్టోబర్ 17 :** క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడల్లా విదేశీ అంశాలను తెరపైకి తీసుకురావడం బీజేపీకి అలవాటుగా మారిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. గత పదమూడేళ్లుగా ఇదే ధోరణి కొనసాగుతోందని, ప్రస్తుతం బంగ్లాదేశ్ అంశాన్ని కూడా అదే విధంగా ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు.శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వృత్తి నిపుణుల విభాగం అధ్యక్షుడు మధు యాష్కీలతో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని ఏ వర్గానికీ న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు. దేశభక్తి గురించి మాట్లాడే బీజేపీ నాయకులు భారత భూభాగంలోకి చైనా చొచ్చుకొచ్చినప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.**ఎన్నికల సంఘంపై విమర్శలు** ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం నియామక వ్యవస్థలో మార్పులు చేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకుని మైనారిటీలు, గిరిజనులు, లౌకికవాదుల ఓట్లను తొలగిస్తోందని విమర్శించారు.తెలంగాణలోనే 27 శాతం ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల్లో మూడు నెలల వ్యవధిలో గణనీయమైన మార్పు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

## బంగ్లాదేశ్ రిసార్టులో ఘోర అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోగా, మరో తొమ్మిది మంది గాయపడ్డారు. మరికొందరి ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన నెలకొంది.మంటలు వేగంగా వ్యాపించడంతో మూడు అంతస్తుల కలప భవనం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ సుమారు 30 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొందరు ప్రాణాలతో బయటపడగా, మిగతావారి పరిస్థితిపై స్పష్టత రావాల్సి ఉంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు అవసరమైన నమూనాలను సేకరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. వంటగదిలో మంటలు చెలరేగడం లేదా విద్యుత్ లోపం కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నప్పటికీ, దర్యాప్తు పూర్తయ్యే వరకు నిర్ధారణకు రాలేమని అధికారులు తెలిపారు.

## విద్యార్థినులపై పోలీసుల దౌర్జన్యం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

భయభ్రాంతులకు గురిచేసి, వారు మరోసారి ప్రశ్నించకుండా చేయడమే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.విద్యార్థులతో మాట్లాడిన సందర్భంగా వారు వెల్లడించిన విషయాలను రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పంచుకున్నారు. పోలీసుల దాడుల్లో తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, దుస్తులు లాగడం, శరీరంలోని వ్యక్తిగత భాగాలను తాకడం వంటి చర్యలకు పాల్పడ్డారని బాధిత విద్యార్థినులు తనకు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. యువత, మహిళలపై పోలీసుల హింస ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు.ఈ ఘటనపై సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. అయితే, విద్యార్థినులు చేసిన ఆరోపణలపై అధికారికంగా వెలువడే వివరాలు, దర్యాప్తు ఫలితాలు కీలకం కానున్నాయి.

## ప్రకృతి ఆరాధనే బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

చాటిచెప్పే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. పూలతో బతుకమ్మను అలంకరించి, పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఈ వేడుకలు మన సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## సీజేపీ నేత అభిజీత్ దీప్కేకు బెయిల్

- ఏడాది పాటు శాంతిభద్రతలకు భంగం కలిగించరాదని షరతు
- నిరసన ప్రదర్శనకు వెళ్తుండగా నిర్బంధం.. నేహా బోరా కూడా విడుదల

**న్యూఢిల్లీ,అక్టోబర్ 17 :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఢిల్లీలోని ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో నిర్వహించిన 'లెహ్రా దో తిరంగా' నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళు తుండగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.ముందస్తు చర్యల్లో భాగంగా దీప్కేపై కేసు నమోదు చేసి, మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడబోనని హామీ ఇస్తూ పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి నిర్బంధం అవసరం లేదని పేర్కొంటూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.ఇదే నిరసన ప్రదర్శనలో పాల్గొన్న అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షురాలు నేహా బోరాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శనివారం ఉదయం ఆర్‌కే పురం పోలీస్‌స్టేషన్ నుంచి ఆమెను విడుదల చేశారు.

## గోదావరికావేరి అనుసంధానం ముసుగులో మరో కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. దీనివల్ల తెలంగాణకు దక్కాల్సిన గోదావరి జలాల వాటాపై ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గోదావరికావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుపై నవంబర్ 3న ఢిల్లీలో జాతీయ జల అభివృద్ధి సంస్థ సమావేశం జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహ రించాలని హరీశ్‌రావు కోరారు. రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలగకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు రావాల్సిన గోదావరి జలాల వాటాపై స్పష్టత వచ్చిన తర్వాతే నదుల అనుసంధాన ప్రాజెక్టుపై ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. రాష్ట్ర సాగునీటి ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.**గోదావరి జలాల వాటాపై స్పష్టత అవసరం** తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను పరిరక్షిం చేం దుకు ప్రభుత్వం కృషి చేయాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకుని నదుల అనుసంధాన ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- సమగ్ర భూ సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష
- భూ యజమానులకు ముందస్తు నోటీసులు ఇవ్వాలి.. పారదర్శకంగా సర్వే చేపట్టాలి



**హైదరాబాద్,అక్టోబర్ 17 :** తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వేపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ సర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సర్వే ప్రారంభించే ముందు భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తొలి దశలో ఇప్పటికే 2,720 గ్రామాల్లో సర్వే పూర్తయిందని, వచ్చే నెలాఖరులోగా మొదటి దశను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి, ప్రతి సర్వే నంబరుకు ప్రత్యేక భూదార్ గుర్తింపు సంఖ్య కేటాయించనున్నట్లు చెప్పారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను కొలిచి, వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచడంతో పాటు భూభారతి అంతర్జాల వేదికలో నమోదు చేస్తామని తెలిపారు. సర్వేకు సంబంధించి భూ యజమానులకు అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిశీలిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠాల సరిహద్దుల విషయంలో స్పష్టత ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి..



**చర్చ,గోదావరిఖని:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారు. శనివారం తెల్లవారుజామున నార్కోటిక్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్ఐ దీకొండ రమేష్ మరియు సిబ్బంది గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4,850 నగదు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఐదుగురు వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు మరియు సెల్‌ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. ద

# బతుకమ్మ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి- మంత్రి పొన్నం




**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లు, చెరువు సుందరీకరణ పనులు, చెరువు కట్టపై నూతనంగా నిర్మిస్తున్న మైసమ్మ ఆలయ పనులను ఆయన పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ మెట్ల వద్దే కాకుండా చెరువు వైపు ఇతర ప్రాంతాల్లోనూ అవసరమైన చోట బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు, కుటుంబ సభ్యులు ప్రశాంతంగా పండుగ జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆరేపల్లి చెరువు వద్ద కూడా బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు గ్లాస్ బ్రిడ్జి, కప్పగుట్ట పర్యాటక అభివృద్ధి, అర్బన్ ఫారెస్ట్ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎల్లమ్మ చెరువుతో పాటు కొత్త చెరువు, పల్లె చెరువులను కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

క్రీడారంగ అభివృద్ధికి కబడ్డీ అకాడమీని మంజూరు చేశామని, స్విమ్మింగ్ పూల్‌కు సంబంధించిన జీవో కూడా రానుందని తెలిపారు. హుస్నాబాద్‌లో స్టేడియం ఏర్పాటు చేయాల్సి ఉందని, నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. మల్లెచెట్టు చౌరస్తా నుంచి రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కొత్తపల్లి--హుస్నాబాద్, హుస్నాబాద్--జనగామ మధ్య నాలుగు వరుసల రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

విద్యారంగంలో భాగంగా కోహెడలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొనసాగుతోందని, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల భవనాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఎల్కతుర్తిలో ఐఐఐటీ బ్రాంచ్, వంగరలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, సైదాపూర్‌కు మరో పబ్లిక్ స్కూల్ మంజూరు కానుందని చెప్పారు. అక్కన్నపేటలో పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, అక్కన్నపేట, ఎల్కతుర్తి మండలాల్లో ఎమ్మార్వో కార్యాలయాలు మంజూరయ్యాయని తెలిపారు. ఆర్డీవో కార్యాలయానికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నామని, కాలువలకు సంబంధించిన భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పూర్తయిన వెంటనే కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, ఎంఎంఆర్ ప్యాకేజీ కింద కూడా పనులు మొదలవుతాయని చెప్పారు. సాగునీటికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని, పంట పూర్తయ్యే వరకు రాత్రి వేళల్లోనూ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత నీటి నిల్వలను వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలకు కూడా వినియోగించుకోవాల్సి ఉన్నందున ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగును వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని రైతులకు సూచించారు.

ప్రకృతి వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ఈ అంశాలపై కేబినెట్‌లో కూడా చర్చించినట్లు తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలకు అతీతంగా రైతులకు అండగా నిలవాలని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేశారు. 'పల్లె పల్లెకు పొన్నం అన్న' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని, సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచుకోవాలని ప్రజలకు సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇచ్చారో ప్రజలకు తెలుసునని మంత్రి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక్క ఏడాదిలోనే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, హుస్నాబాద్ పట్టణంలో 500 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిష్పక్షపాతంగా ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

నియోజకవర్గంలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యతని, ఆక్రమణలపై ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా ప్రజల సమస్యలను విజ్ఞాపనల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పర్యాటకం, విద్య, వైద్యం, రహదారులు, సాగునీరు, క్రీడలు తదితర రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులందరూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, ఆర్డీవో రామ్మూర్తి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాకర్స్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

### మెరుగైన ఆరోగ్యానికై రోజు వాకింగ్ తప్పనిసరి
### దరూర్ క్యాంప్ గ్రౌండ్ వసతుల కల్పనకు కృషి
### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల, చర్చ :** సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం వాకింగ్ చేసే వాకర్స్ సంక్షేమానికి కట్టుబడి ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల దరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని వాకర్స్ సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటానని అన్నారు. ఎస్కే ఎన్నార్ వివేకానంద మినీ స్టేడియం, దరూర్ క్యాంప్ గ్రౌండ్‌లో వాకర్స్‌కు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. వాకర్స్ సౌలభ్యం కోసం ఇప్పటికే ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, జగిత్యాల పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, తన జీవితం తెరిచిన పుస్తకమని ఇది ప్రజలందరికి తెలుసన్నారు. జగిత్యాల ప్రజలు తన పనితీరును గుర్తించి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు. జగిత్యాల మెడికల్ కాలేజీ చుట్టూ రహదారుల అభివృద్ధి చేపట్టడం ద్వారా పట్టణం మరింత సుందరంగా మారుతుందని అన్నారు. రామాలయం నుంచి కజ్మీర్ రోడ్డు వరకు కోటి రూపాయల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఎన్నో సాధించగలమని, ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వాకింగ్‌తో ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రామాలయం ట్రాక్ అభివృద్ధికి కూడా తనవంతుగా కృషి చేస్తానని, మొదటగా వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు కౌన్సిలర్ ప్రశాంత్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సయ్య, వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గాడి పెల్లి చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దేవనపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విఠల్, కోశాధికారి రాణా ప్రతాప్, సంయుక్త కార్యదర్శి గుగులోత్ రాజేష్, తుమ్మనపల్లి రమేష్, ప్రచార కార్యదర్శి సల్ల లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు,మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర రావు,సర్పంచ్ సురేందర్, రంగు రాజయ్య, నాయకులు, వాకర్స్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరణానంతరం మరో ఇద్దరి వెలుగులు పంచిన మాష్టారు

- విద్యాబోధనతో ఎందరికో మార్గదర్శి.. పర్యావరణ పరిరక్షణలోనూ ముందడుగు
- చివరి కోరిక మేరకు దామోదర్‌రెడ్డి నేత్రదానం..
- ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులు






**చర్చ,గోదావరిఖని :** తాను కన్నుమూసినా.. మరో ఇద్దరు ప్రపంచాన్ని చూసేలా చేయాలన్న మాష్టారు ఆశయం నెరవేరింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడు.. పచ్చదనం పెంపొందించేందుకు తన వంతు కృషి చేసిన పర్యావరణ ప్రేమికుడు.. మరణానంతరం కూడా తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. గోదావరిఖని దుర్గానగర్‌కు చెందిన గీట్ల దామోదర్‌రెడ్డి (79) తన చివరి కోరిక మేరకు నేత్రదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

**విద్యారంగానికి విశేష సేవలు**

దామోదర్‌రెడ్డి గోదావరిఖనిలోని సెక్టార్-1 సింగరేణి ఉన్నత పాఠశాలలో సుమారు 30 ఏళ్లపాటు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి అభ్యున్నతికి తోడ్పడ్డారు. పర్యావరణ పరిరక్షణపై ఆసక్తితో మొక్కలు నాటడం, పచ్చదనాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఏర్పాటైన జీపీపీజీ స్వచ్ఛంద సంస్థకు సుమారు పదేళ్లపాటు అధ్యక్షుడిగా సేవలందించారు. విద్య, పర్యావరణ రంగాల్లో తనదైన ముద్ర వేశారు.

**విషాదంలోనూ గొప్ప నిర్ణయం**

అనారోగ్యంతో శుక్రవారం రాత్రి దామోదర్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. ఆయన నేత్రదానం చేయాలన్న చివరి కోరికను తెలుసుకున్న కుటుంబ సభ్యులు దాన్ని నెరవేర్చేందుకు ముందుకొచ్చారు. భార్య సుగుణ, కుమార్తె, అల్లుడు అవంతి--ముదిరెడ్డి చెన్నారెడ్డి, కుమారుడు, కోడలు డాక్టర్ సందీప్‌రెడ్డి--డాక్టర్ సుప్రజారెడ్డి నేత్రదానానికి అంగీకరించారు. ప్రియమైన వ్యక్తిని కోల్పోయిన బాధలోనూ ఆయన ఆశయానికి ప్రాధాన్యమిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం దుర్గానగర్‌లోని దామోదర్‌రెడ్డి నివాసంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా అధ్యక్షుడు అరెపెల్లి రాజమౌళి ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు సాంకేతిక నిపుణుడు ప్రదీప్ నాయక్, సహాయకుడు ఆరిఫ్ నేత్రాల సేకరణలో పాల్గొన్నారు. అనంతరం వాటిని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు తరలించారు.

**సేవలకు నివాళి**

దుర్గానగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మంథని సంపత్, బాలసాని స్వామిగౌడ్, బుచ్చిరెడ్డి, డాక్టర్ నాగిరెడ్డితోపాటు పలువురు ప్రముఖులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు దామోదర్‌రెడ్డికి నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఒక ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసిన ఆయన.. నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి కొత్త ప్రపంచాన్ని చూపించనున్నారు. మనిషి జీవితం ముగిసినా, ఆయన చేసిన సేవలు మరికొందరి జీవితాల్లో కొనసాగుతాయనడానికి దామోదర్‌రెడ్డి నేత్రదానం నిదర్శనం. ఆయన ఆశయాన్ని గౌరవించిన కుటుంబ సభ్యుల నిర్ణయం మరెందరికో స్ఫూర్తిగా నిలవనుంది.

# ఎల్లలు దాటిన మిట్టపల్లి మట్టి స్వరం..

### గల్ఫ్ పై మిట్టపల్లి బతుకమ్మ పాట...
### దుబాయ్ లో ఆవిష్కరణ...



**గోదావరిఖని :** 'ఎడారిలో తంగేడు వనమే మొలిసేనో'... అంటూ సాగే బతుకమ్మ పాటని అక్షర గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ కోట కుమార్ (కె కె) నిర్మించగా ఈ గీతానికి ప్రముఖ తెలంగాణ ప్రజా కవి గాయకుడు మిట్టపల్లి సురేందర్ సాహిత్యాన్ని అందించారు .గుండెను తట్టిలేపుతున్న ఈ గేయాన్ని మంగ్లీ ఆలపించగా నేపథ్య సంగీతం మదీన్ ఎస్కే సమకూర్చారు.

దుబాయ్ లో వలస కార్మికుల అన్న చెల్లెళ్ళ గోస ప్రతిబింబించేలా ఉన్న ఈ పాట సొంత ఊరిలో పండుగ జరుపుకోవాలని ఎంతో ఆశ ఉన్నప్పటికీ గల్ఫ్ లో బతుకుపోరు రీత్యా అయినవాళ్ళమధ్య సొంత ఊరిలో పండగ జరుపుకోలేని తెలంగాణ ఆడ బిడ్డలకు అన్నదమ్ములకు ఈ గీతం మధుర స్మృతులను మిగిల్చేలా ఉంది ఈ పాటలో సాహిత్యం దూదు సేమియాకు సత్తు బెల్లానికి కలిపిన బంధం కర్జూర తీపికి బతుకమ్మ బాణీకి అద్దిన మాధుర్యం రెండు మతాలమధ్య రెండు విభిన్న సంప్రదాయాల మధ్య ఉన్న సామరస్యాన్ని అనుబంధాన్ని దుబాయి వేదికగా గల్ఫ్ నుండి గళమెత్తి ప్రపంచానికి హిందూ ముస్లిం భాయి భాయి అని సరికొత్తగా బతుకమ్మ పాట రూపంలో వినిపించింది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఐన ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా దుబాయ్ బతుకమ్మ పాటని గొలుగొండ కోటనుండి బురుజుఖలిఫా దాకా ఏడు దేశాలను ఏడు రంగుల లెక్క అద్ది బురుజు ఖలీఫా అంత ఎత్తైన బతుకమ్మ పాటను పేర్చి మిట్టపల్లి స్టూడియో ద్వారా ఇటు తెలంగాణ అటు గల్ఫ్ లో ఉన్న ఆడబిడ్డలకు ఈ పాటను అంకితమిచ్చారు అక్షర గ్రూప్స్ చైర్మన్ కోట కుమార్ గారు ఈ కార్యక్రమంలో భారతదేశం తెలంగాణ నుండి సంప్రదాయ వాయిధ్యాలైన డప్పు బృందాలు ఒగ్గుడోలు బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి దుబాయితో పాటు అబుదబి నుండి పెద్దసంఖ్యలో కార్మికులు వారికుటుంబాలు పాల్గొని బతుకమ్మ పండుగని విజయవంతంచేసిన ఈ కార్యక్రమాన్ని స్పార్క్ మీడియా మరియు సుతారి సత్యం మల్లేష్ గౌడ్ లు నిర్వహించారు

# హుస్నాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుక



**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో హుస్నాబాద్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అత్యాధునిక స్విమ్మింగ్ పూల్‌తో పాటు స్టేడియం సమీపంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుమతినిస్తూ ఆర్థిక శాఖ G.O.Rt.No.1673, తేదీ: 17.10.2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATG) పర్యవేక్షణలో ఈ క్రీడా కేంద్రాలను నిరంతరం అందుబాటులో ఉంచడంతో పాటు, క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ, భద్రతతో కూడిన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకం, నిర్వహణ ఏర్పాట్లకు ప్రభుత్వం అనుమతించింది. రెండు రోజుల క్రితమే హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీ మంజూరు కాగా, తాజాగా స్విమ్మింగ్ పూల్, వాటర్ స్పోర్ట్స్ మౌలిక వసతుల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా క్రీడా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో హుస్నాబాద్ ప్రాంతం క్రీడా కేంద్రంగా అభివృద్ధి చెందే దిశగా అడుగులు వేస్తోంది. ఈ సదుపాయాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత, క్రీడాకారులకు ఈతతో పాటు రోయింగ్, కనోయింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో శిక్షణ పొందేందుకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. స్థానికంగానే నాణ్యమైన క్రీడా వసతులు అందుబాటులోకి రావడం వల్ల యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు దోహదపడనుంది. నియోజకవర్గాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, యువత, క్రీడాభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# దసరా ఉత్సవాల సందర్భంగా ట్రైసిటీలో ట్రాఫిక్ ఆంక్షలు

- 20న మధ్యాహ్నం 3 నుంచి 21న తెల్లవారుజామున 3 గంటల వరకు అమలు



**వరంగల్, అక్టోబర్ 17**
ఉర్సు రంగలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 20 మధ్యాహ్నం 3 గంటల నుంచి 21వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. ఖమ్మం నుంచి కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్, ఐనవోలు, వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లాలని సూచించారు. కరీంనగర్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు కేయూసీ, పెద్దమ్మగడ్డ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, ఫోర్ట్ రోడ్డు మీదుగా, హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు మీదుగా వెళ్లాలన్నారు. ఉర్సుగుట్టకు వచ్చే వాహనాలకు కొలంబో హాస్పిటల్, నాని గార్డెన్, జేఎస్ఎం స్కూల్, భారత్ పెట్రోల్ పంపు, లక్ష్మీ ఫంక్షన్ హాల్, తాళ్ల పద్మావతి కళాశాల, భీరన్న గుడి తదితర ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# విచారణ చేయకుండానే వాంగ్మూలాలు నమోదు చేశారంటూ జర్నలిస్టుల ఫిర్యాదు

- ఎస్సీ, ఎస్టీ కేసు దర్యాప్తులో అవకతవకలు జరిగాయని ఆరోపణ
- సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీ శ్వేతకు వినతి
- కోర్టు పత్రాలతో పోలీస్ కమిషనర్‌ను కలిసిన జర్నలిస్టులు

**హనుమకొండ, అక్టోబర్ 17**
ఎస్సీ, ఎస్టీ కేసు దర్యాప్తులో తమను విచారించకుండానే వాంగ్మూలాలు నమోదు చేసినట్లు పత్రాలు రూపొందించారని ఆరోపిస్తూ పలువురు జర్నలిస్టులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతకు శనివారం ఫిర్యాదు చేశారు. సుబేదారి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ నంబర్ 471/2025 కేసు విచారణలో చోటుచేసుకున్నాయని పేర్కొన్న అంశాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులుగా తేలిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, తోట సుధాకర్, పెండెం వేణుమాధవ్, మేరుగుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సదరు కేసులో తాము సాక్షులుగా ఉన్నప్పటికీ విచారణ అధికారిగా వ్యవహరించిన హనుమకొండ ఏసీపీ నరసింహారావుతో పాటు ఏ పోలీసు అధికారి కూడా తమను విచారణకు పిలవలేదని తెలిపారు. తమ నుంచి ఎలాంటి వాంగ్మూలాలు సేకరించలేదని పేర్కొన్నారు. అయితే 2025 ఆగస్టు 15న ఏసీపీ సమక్షంలో తాము వాంగ్మూలాలు ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు చేసి, ఆ పత్రాలను న్యాయస్థానానికి సమర్పించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆరోపించారు. తమకు తెలియకుండానే కేసును మూసివేసినట్లు సమాచారం అందడంతో సంబంధిత విచారణ అధికారిని సంప్రదించామని తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించగా కోర్టును ఆశ్రయించాలని సూచించినట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. తమను విచారించకుండానే తమ పేర్లతో వాంగ్మూలాలు ఎలా నమోదు చేశారనే అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. సంబంధిత పోలీసు రికార్డులు, వాంగ్మూలాలు, న్యాయస్థానానికి సమర్పించిన పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా దేశిని చిన్న మల్లయ్య 94వ'జయంతి వేడుకలు



**చర్చ:- హుస్నాబాద్:** ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత దేశిని చిన్న మల్లయ్య 94వ'జయంతి సందర్భంగా హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశిని చిన్న మల్లయ్య చిగురుమామిడి మండలం బొమ్మనపల్లె సర్పంచిగా 21 ఏళ్లు, ఇందుర్తి ఎమ్మెల్యేగా నాలుగుసార్లు పనిచేసి ప్రజాసేవకు కృషి చేశారని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు, వరద కాలువ కోసం ఆయన పోరాడారని గుర్తుచేశారు. ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దేశిని చిన్న మల్లయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, వచ్చే ఏడాది 95వ జయంతి నాటికి విగ్రహ ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘ రాష్ట్ర నాయకుడు, బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీపీఐ నాయకుడు కొయ్యడ కొమరయ్య, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, మార్క అనిల్ గౌడ్, నాయకులు అక్బర్ పాషా, పరుశురాములు, గడిపె కొమురయ్య, బుర్ర వెంకన్న గౌడ్, వెలుపుల రాజు, మొగిలిపాక శీను, గట్టు రాములు, పూదరి శ్రీనివాస్, ప్రతాపగిరి శ్రీనివాస్, పాలెపు కనకయ్య, పోలోజు సదానందం, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎంపీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**చర్చ:- హుస్నాబాద్:** తెలంగాణ మాదిగ పోరాట సమితి (టీఎంపీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 30న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని టీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు గడిపే కొమురయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూటం రాజు, కోహెడ రాజు, కొమ్ముల సంపత్, తొందూరి ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల చిన్నారి క్రీడా సంచలనం



## నాడు కిక్‌బాక్సింగ్‌లో అంతర్జాతీయ పతకాలు.. నేడు క్రికెట్‌లో జాతీయ జట్టుకు ఎంపిక! జగిత్యాల చిన్నారి అన్షు మిత్ర పటేల్ సత్తా.. హైదరాబాద్‌పై కరీంనగర్ జట్టుకు చారిత్రక విజయం అందించిన యువ సంచలనం టీమిండియాకు ఆడటమే నా లక్ష్యం: అన్షు మిత్ర

**జగిత్యాల, చర్చ :** పట్టుదల ఉంటే వయసు చిన్నదైనా విజయాలు సాధించవచ్చని నిరూపిస్తోంది జగిత్యాల పట్టణానికి చెందిన 12 ఏళ్ల క్రీడా ప్రతిభ అన్షు మిత్ర పటేల్. పదేళ్ల వయసులో అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో రెండు పతకాలు సాధించిన ఈ బాలిక.. ఇప్పుడు క్రికెట్‌లోనూ తనదైన ముద్ర వేస్తూ జాతీయ స్థాయికి ఎంపికైంది. అతి తక్కువ కాలంలోనే బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న అన్షు మిత్ర ప్రయాణం ఎందరో బాలికలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.



**టోర్నమెంట్ టాప్ స్కోరర్‌గా.. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం**
జగిత్యాల పట్టణంలోని కొత్తవాడకు చెందిన ముద్దం సంతోష్, మౌనిక దంపతుల కుమార్తె అన్షు మిత్ర పటేల్ స్థానిక కేజీఆర్ హైస్కూల్‌లో చదువుతోంది. ఇటీవల సిరిసిల్లలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) అండర్-17 క్రికెట్ పోటీల్లో 150 పరుగులు చేసి, 166 స్ట్రైక్‌రేట్‌తో టోర్నమెంట్ టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ అద్భుత ప్రదర్శనతో నవంబర్‌లో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుంది.




**హైదరాబాద్‌పై సంచలన ఇన్నింగ్స్.. కరీంనగర్‌కు చారిత్రక విజయం**
టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా, ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న అన్షు మిత్ర తన ప్రతిభతో జట్టుకు కీలక విజయాలు అందిస్తోంది. వరంగల్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 32 పరుగులు, మహబూబ్‌నగర్ జట్టుపై 30 పరుగులు చేసి ఉమ్మడి కరీంనగర్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది.
అత్యంత పటిష్టమైన హైదరాబాద్ జట్టుపై కరీంనగర్ జట్టు చరిత్రలో తొలిసారిగా విజయం సాధించడంలో అన్షు మిత్ర ఇన్నింగ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయానికి ఐదు ఓవర్లలో 65 పరుగులు అవసరమైన క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన ఆమె.. కేవలం 23 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 50 పరుగులు సాధించి జట్టుకు విజయాన్ని అందించింది. చివరి 12 బంతుల్లో 25 పరుగులు చేయాల్సిన పరిస్థితిలోనూ ఒత్తిడికి తలొగ్గకుండా దూకుడుగా ఆడి జట్టు గెలుపును ఖాయం చేసింది. పటిష్టమైన ప్రత్యర్థి బౌలర్లను ధైర్యంగా ఎదుర్కొని అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో తన పోరాట పటిమను చాటింది.

**క్రికెట్‌లోనూ నిలకడైన ప్రదర్శన**
ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్-15 జట్టు ఎంపిక కోసం నిర్వహించిన లీగ్ మ్యాచ్‌ల్లోనూ అన్షు మిత్ర తన సత్తా చాటింది. రెండు మ్యాచ్‌ల్లో వరుసగా రెండు అర్ధశతకాలు సాధించి టాప్ స్కోరర్లలో ఒకరిగా నిలిచింది. ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పోటీలతో పాటు 70వ జాతీయ ఎస్‌జీఎఫ్ఐ క్రికెట్ పోటీలకు సిద్ధమవుతోంది.
అన్షు మిత్ర తండ్రి ముద్దం సంతోష్ గతంలో జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలోని డీసీఆర్‌బీ విభాగంలో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. తండ్రి ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం తన క్రీడా ప్రయాణానికి బలంగా నిలిచాయని అన్షు మిత్ర చెబుతోంది.

**నాన్న కలే నా ఆశయం.. టీమిండియాకు ఆడటమే లక్ష్యం**
తన విజయాల వెనుక ఉన్న ప్రేరణ గురించి అన్షు మిత్ర మాట్లాడుతూ.. "నాకు పదేళ్ల వయసు ఉన్నప్పుడు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో రెండు పతకాలు సాధించాను. ఆ తర్వాత మా నాన్న కలను నా ఆశయంగా మార్చుకుని క్రికెటర్ కావాలని నిర్ణయించుకున్నాను. 2024లో క్రికెట్ సాధన ప్రారంభించాను. ఇప్పటివరకు రెండుసార్లు ఎస్‌జీఎఫ్ఐ స్టేట్ పోటీల్లో పాల్గొన్నాను. మా కుటుంబ సభ్యుల సహకారం, ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధించగలుగుతున్నాను. భవిష్యత్తులో భారత జట్టుకు ఆడటమే నా కల" అని తెలిపింది. చిన్న వయసులోనే రెండు క్రీడల్లో ప్రతిభ చాటుతూ, లక్ష్యం వైపు అడుగులు వేస్తున్న అన్షు మిత్ర పటేల్ ప్రయాణం యువ క్రీడాకారులకు ఆదర్శం. సరైన ప్రోత్సాహం, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం తోడైతే బాలికలు సైతం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరనే విషయాన్ని ఆమె మరోసారి నిరూపిస్తోంది. జగిత్యాల నుంచి టీమిండియా వరకు సాగనున్న ఆమె క్రీడా ప్రయాణం మరిన్ని విజయాలతో ముందుకు సాగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# రూ.4 కోట్లతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన

- మహబూబాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం
- మున్నేరు వాగు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్





**మహబూబాబాద్, అక్టోబర్ 17**
మహబూబాబాద్ పట్టణంలోని 16వ వార్డు పరిధిలో మున్నేరు వాగు వద్ద సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ శంకుస్థాపన చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ఘాట్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మహిళలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఈ నిర్మాణం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, బతుకమ్మ ఘాట్ నిర్మాణంతో మహిళలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుర్ణపు సోమయ్య, స్థానిక 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్, రెండో వార్డు కౌన్సిలర్ అంబాల శివకుమార్, ఏడో వార్డు కౌన్సిలర్ నీరుటి లక్ష్మీనారాయణ, 22వ వార్డు కౌన్సిలర్ పద్మ ప్రవీణ్, 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, సీపీఐ కౌన్సిలర్ బాబు, 27వ వార్డు కౌన్సిలర్ నిమ్మల మాధవి శ్రీనివాస్, 32వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ పర్వీన్ ఖలీల్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎడ్ల రమేష్‌తో పాటు కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రైళ్లలో వేలాది బెర్తులు ఖాళీ.. రెగ్యులర్ రైళ్లకే ఆదరణ

**హైదరాబాద్:** పండుగ సీజన్‌లో రద్దీగా ఉన్నప్పటికీ రెగ్యులర్ రైళ్లకే ప్రయాణికుల ఆదరణ లభిస్తోంది. ప్రత్యేకరైళ్లలో ప్రయాణించేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. పండుగ సందర్భంగా ప్రకటించిన పలు ప్రత్యేక రైళ్లలో వందల సంఖ్యలో రిజర్వేషన్ బెర్తులు/సీట్లు ఖాళీగా ఉండడమే ఇందుకు నిదర్శనం. రెగ్యులర్ రైళ్లైతే పండుగ రోజుల్లోనూ సాధారణ చార్జీలే ఉండడం, రాకపోకల విషయంలో సమయపాలన పాటించడం, కోచ్‌ల నిర్వహణ మెరుగ్గా ఉంటుండడంతో వాటివైపే ప్రయాణికులు మొగ్గు చూపుతున్నారని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకరైళ్లు ఇందుకు పూర్తి భిన్నంగా ఎప్పుడు బయల్దేరుతాయో, ఎప్పటికి గమ్యానికి చేరుతాయో తెలియని దుస్థితి నెలకొనడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటున్నట్లు ఆ సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు. ప్రత్యేకరైళ్లలోని కోచ్‌లలో



మౌలికవసతులు, రైళ్ల రాకపోకల్లో సమయపాలన పాటిస్తే, అదనపు చార్జీలు కొంత భారమే అయినప్పటికీ ప్రయాణికులు ప్రత్యేకరైళ్లకు రెండో ప్రాధాన్యతను ఇచ్చే అవకాశం ఉంటుందని ప్యాసింజర్స్ అసోసియేషన్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# బీఆర్ఎస్ ఆస్తుల చిట్టా: రూ.1509 కోట్ల ఆస్తులు.. కానీ ఖర్చే ఎక్కువ!

**హైదరాబాద్ :** బ్యాంకు డిపాజిట్ల రూపంలోనే రూ.1431 కోట్ల నిధులు ఆదాయం రూ.114 కోట్లు, ఖర్చు రూ.162 కోట్లు ఆదాయం కంటే రూ.48 కోట్లు పెరిగిన ఖర్చులు ప్రచార కార్యక్రమాల కోసం రూ.137 కోట్ల భారీ వ్యయం తగ్గిన పార్టీ జనరల్ ఫండ్.. ఈసీకి ఆడిట్ నివేదిక పదేళ్ల పాటు తెలంగాణలో అధికారంలో ఉన్న 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్) ఆర్థిక వ్యవహారాలు ఆసక్తికరంగా మారాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పార్టీ సమర్పించిన ఆడిట్ రిపోర్ట్ ప్రకారం మొత్తం ఆస్తులు రూ.1,509 కోట్లుగా ఉండగా.. అదే ఏడాది ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువగా నమోదైంది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన ఈ నివేదిక, పార్టీ ఆర్థిక వనరులు, వ్యయాలపై స్పష్టమైన చిత్రాన్ని ఆవిష్కరించింది.ఆడిట్ రిపోర్ట్ ప్రకారం.. 2026 మార్చి 31 నాటికి బీఆర్ఎస్ పార్టీకి ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.1,509 కోట్లు. ఇందులో సింహభాగం, అంటే రూ.1,431 కోట్లు బ్యాంకుల్లో నగదు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలోనే ఉన్నాయి. వీటిలో రూ.1,237 కోట్లు ఏడాదికి పైబడిన కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక డిపాజిట్లు కావడం గమనార్హం. భవనాలు, ఇతర భౌతిక ఆస్తుల విలువ రూ.66.26 కోట్లుగా, రుణాలు, అడ్వాన్సుల రూపంలో మరో రూ.11.77 కోట్లు ఉన్నట్లు పార్టీ తన నివేదికలో వెల్లడించింది.ఇక పార్టీ ఆదాయ, వ్యయాల వివరాలను పరిశీలిస్తే, 2025-26లో బీఆర్ఎస్‌కు వివిధ మార్గాల ద్వారా రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో విరాళాల ద్వారా




రూ.16.44 కోట్లు రాగా, డిపాజిట్లపై వడ్డీ, అద్దెలు, ఇతర మార్గాల నుంచి ఏకంగా రూ.97.76 కోట్లు సమకూరాయి. అంటే పార్టీ ప్రధాన ఆదాయ వనరుగా బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ నిలుస్తోంది. అయితే, ఇదే ఆర్థిక సంవత్సరంలో పార్టీ ఖర్చు రూ.162 కోట్లుగా నమోదైంది. దీంతో ఆదాయానికి మించి రూ.48.43 కోట్ల మేర ఖర్చు అధికంగా ఉంది. ఈ కారణంగా పార్టీ జనరల్ ఫండ్ రూ.1,551 కోట్ల నుంచి రూ.1,503 కోట్లకు తగ్గింది.మొత్తం ఖర్చులో అధిక భాగం ప్రచార కార్యక్రమాలకే కేటాయించారు. సాధారణ ప్రచార కార్యకలాపాల కోసం రూ.137 కోట్లు వెచ్చించగా, ఇందులో బహిరంగ సభల నిర్వహణకు రూ.57.51 కోట్లు, పత్రికలు, టీవీ ప్రకటనలకు రూ.53.68 కోట్లు ఖర్చు చేశారు. పరిపాలన, సాధారణ ఖర్చుల కింద రూ.16.88 కోట్లు వెచ్చించగా, అందులో న్యాయ సేవల కోసమే రూ.13.39 కోట్లు ఖర్చు చేయడం గమనార్హం. వీటితో పాటు గతేడాది నవంబర్‌లో జరిగిన జూబ్లీహిల్స్ రూ.162 కోట్లుగా నమోదైంది. దీంతో ఆదాయానికి మించి ఉప ఎన్నిక కోసం ప్రత్యేకంగా రూ.1.60 కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. మొత్తం మీద బీఆర్ఎస్ వద్ద భారీగా ఆస్తులు ఉన్నప్పటికీ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయాన్ని మించి ఖర్చులు చేయడం ఈ నివేదికలో ప్రధానాంశంగా నిలిచింది.

# గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా.. కానీ నీళ్ల కోసం యుద్ధమే

**జడ్చర్ల :** కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరు ధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ గురు వైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోసం తన తలనైనా నరుక్కు ంటానని. కానీ పాలమూరు ప్రాంత నీటి హక్కుల విషయం లో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీళ్ల కోసం అవసరమైతే గురువు తోనైనా యుద్ధం చేస్తానని, తన ప్రాంత ప్రయోజనాలే తనకు ముఖ్యమని తేల్చిచెప్పారు.



జడ్చర్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల మధ్య నీటి కేటాయింపుల వివాదంపై ఆయన తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. ముందుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పాలమూరుకు నీరందించాకే, దిండికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కేవలం 60 శాతమే పూర్తయ్యాయని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు.

ఈ ప్రాజెక్టు పూర్తి కోసం జేఏసీ తలపెట్టిన జలదీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రాజెక్టు సాధన కోసం పాలమూరు ఎమ్మెల్యేలంతా ఐక్యంగా పోరాడతామని చెప్పారు. అదే సమయంలో, ప్రతి అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా లక్ష్యంగా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

# దళితులు, గరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం

**హైదరాబాద్:** ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమం గా తొలగించారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు.2014లో నరేంద్ర మోదీ ప్రధాని



అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు.అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని, ముసాయిదా జాబితాల రూపకల్పన సమయంలో 'నివాసం లేనివారు, చిరునామా మారినవారు, మరణించినవారు, డూప్లికేట్' కేటగిరీ కింద గుర్తించిన వారి సంఖ్య మాత్రమే అదని ఈసీ అక్టోబర్ 2న ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ద్వారా మొదటి బ్యాచ్‌లో 50 మందికి, రెండో బ్యాచ్‌లో 100 మంది నిపుణులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

# దసరాకు ఊరెళ్లే వారికి ఆర్టీసీ షాక్
## ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు

**హైదరాబాద్:** బతుకమ్మ, దసరా పండగల రద్దీని ఆర్టీసీ ప్రత్యేక ఆదాయ అవకాశంగా మలుచుకుంటోంది. హైదరాబాద్ నగరంలో తక్కువ దూరాల్లో తిరిగే సిటీ బస్సులను సైతం సుదూర ప్రాంతాలకు మళ్లించి స్పెషల్ సర్వీసులను నడుపుతోంది. రెగ్యులర్ సర్వీసులను స్పెషల్ సర్వీసులుగా మార్చి సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తుండటంతో ప్రయాణికులపై భారం పడుతోంది. ఇలా ఉండగా మరోవైపు పండుగల రద్దీతో రెగ్యులర్ బస్సులతోపాటు ప్రత్యేక సర్వీసులకు భారీ గిరాకీ ఉంది.హైదరాబాద్ నుంచి వరంగల్, సూర్యాపేట, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబనగర్, నారాయణఖేడ్, సత్తుపల్లి, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్టాండ్?లు రద్దీగా మారాయి. ఆదివారం సద్దుల బత్తుకమ్మ పండగ ఉండటంతో హైదరాబాద్, నగరాలు, పట్టణాల




నుంచి గ్రామీ ణ ప్రాంతాలకు శుక్రవారం ప్రయాణీకులు పయనం అయ్యారు.అదనంగా 50 శాతం ఛార్జీలతో ప్రత్యేక బస్సులు హైదరాబాద్‌లో తక్కువ దూరాలు తిరిగేందుకు అనువుగా ఉండే మెట్రో డీలక్స్? బస్సులకు సైతం పండగ ప్రత్యేక సర్వీసులుగా వినియోగిస్తున్నా రు. 50 శాతం అదనపు ఛార్జీలతో జేబీఎస్ నుంచి మంచిర్యాల, గోదావరిఖని వంటి ప్రాంతా లకు ఇలాంటి బస్సులను నడుపుతు న్నారు. జేబీఎస్?-మంచిర్యాలకు 91266 నంబరుతో ప్రత్యేక సర్వీసుగా నడిపారు. హైదరాబాద్ నుంచి గోదావరి ఖనికి 91287, 91255 నంబర్లతో మెట్రో డీలక్స్ బస్సులను నడిపారు. కరీంనగర్‌కి భారీ డిమాండ్‌జేబీఎస్ నుంచి మంచిర్యాలకు శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు 31 బస్సులు వెళ్లగా అందులో 26 సర్వీసుల్లో 50 శాతం అదనపు ఛార్జీలున్నాయి. అక్టోబరు 17న ఉన్న మొత్తం 56 సర్వీసుల్లో 37 ప్రత్యేక సర్వీసులే నడుపుతున్నారు. అంటే మొత్తం సర్వీసుల్లో సగానికిపైగా బస్సుల్లో ప్రయాణికులు అధిక ఛార్జీలతో సొంతూళ్లకు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రద్దీ భారీగా ఉంది. సాధారణ బస్సులతో పాటు ప్రత్యేక సర్వీసుల్లోనూ 80 శాతానికిపైగా రిజర్వేషన్? చేసుకున్నారు.హైదరాబాద్? నుంచి సత్తుపల్లికి శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రివరకు నడిచిన 30 బస్సుల్లో 20 ప్రత్యేక సర్వీసులే ఉన్నాయి. 17న మొత్తం 38 సర్వీసులు నడపాలని నిర్ణయించగా అందులో 24 ప్రత్యేక బస్సులే ఉన్నాయి.హైదరాబాద్? నుంచి ఖమ్మం మార్గంలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువుంది. శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రివరకు 44 బస్సులు నడిస్తే వాటిలో 24 ప్రత్యేక సర్వీసులే. 17న నడిపే 134 బస్సుల్లో 55 ప్రత్యేక సర్వీసులున్నాయి. వరంగల్? మార్గంలో రద్దీ అధికంగా ఉంది.ను సందర్శించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి ఇప్పటి వరకు 95 శాతం బస్సులను విజయవంతంగా నడిపి ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు తెలిపారు.

# జాతీయ పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్

**హైదరాబాద్:** దేశ అంతర్గత భద్రతలో మారుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు యువ ఐపీఎస్ అధికారులు సిద్ధం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. అధికారాన్ని హోదాగా కాకుండా బాధ్యతగా భావించాలని, ప్రచారానికి దూరంగా ఉంటూ ఫలితాలపైనే దృష్టి సారించాలని సూచించారు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ 78వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ పరేడ్‌ను సమీక్షించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అమిత్ షా పంపిన సందేశాన్ని చదివి వినిపించారు.పాసింగ్ అవుట్ పరేడ్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ 78వ బ్యాచ్‌లో భాగంగా మొత్తం 151 మంది అధికారులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరిలో 135 మంది ఐపీఎస్ అధికారులు కాగా, మరో 16 మంది నేపాల్, భూటాన్, మాల్దీవులకు చెందిన అధికారులు



కూడా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ బ్యాచ్‌లో 37 మంది మహిళా అధికారులు ఉండటం విశేషం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ పరేడ్‌ను సమీక్షించారు. అధికారుల కవాతు, క్రమశిక్షణ, సమన్వయాన్ని పరిశీలించారు. అనంతరం శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేశారు. ఈ బ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఎనిమిది మంది, తెలంగాణకు ఇద్దరు ఐపీఎస్ అధికారులను కేటాయించారు.పోలీసు అధికారులకు అధికారం కంటే బాధ్యతే ముఖ్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన సందేశంలో స్పష్టం చేశారు. ఆయన పంపిన సందేశాన్ని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా చదివి వినిపించారు. పోలీసు అధికారులు ప్రచారానికి దూరంగా ఉంటూ, పనితీరు ద్వారా గుర్తింపు పొందాలని అమిత్ షా సూచించారు. వినయం, సంయమనం, రాజ్యాంగంపై నిబద్ధత పోలీసు అధికారులకు బలమని పేర్కొన్నారు. కొత్త నేర న్యాయ చట్టాల స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఆధునిక సాంకేతికత, ఫోరెన్సిక్ విజ్ఞానంతో దర్యాప్తును మరింత పటిష్ఠం చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగిస్తూ, జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. సరిహద్దుల భద్రతలో సాంకేతికత, నిఘా వ్యవస్థల సమన్వయం కీలకమని పేర్కొన్నారు.నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనకు కృషిమరోవైపు, భవిష్యత్తులో పోలీసు అధికారులు ఎదుర్కోవాల్సిన ఐదు ప్రధాన సవాళ్లను కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ వివరించారు. డ్రగ్స్ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదిస్తూ, నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. రెండోది సైబర్ నేరాలు, మ్యూల్ బ్యాంకు ఖాతాలు, నకిలీ సిమ్ కార్డుల సంయమనం, రాజ్యాంగంపై నిబద్ధత పోలీసు ద్వారా జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు రాష్ట్రాల స్థాయిలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్గాలను ఉపయోగించే నేరగాళ్లను పట్టుకునేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# 13 కోట్ల ఓట్లను తొలగించారు.. మోదీ సర్కార్‌పై మధుయాష్కీ ఆరోపణలు

**హైదరాబాద్, అక్టోబర్ 17:** ప్రస్తుతం భారతదేశం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందని.. అందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలని ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. 2014లో మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ రక్షణ కోసం 2017లో రాహుల్ గాంధీ



ప్రొఫెషనల్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించాలంటే ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. ఇతర పార్టీలో ఉన్న వారు కూడా ప్రొఫెషనల్ కాంగ్రెస్‌లో భాగం పంచుకోవచ్చని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సభ్యత్వంలేని వారు కూడా రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేయొచ్చని అన్నారు.దేశంలో 'సర్'(ౡ×=) ద్వారా 13 కోట్ల ఓట్లను మోదీ ప్రభుత్వం తొలగించిందని మధుయాష్కీ ఆరోపించారు. 13 కోట్ల ఓట్లలో ఎక్కువ మంది దళితులు, ఆదివాసీలు, మైనారిటీల ఓట్లు ఉన్నాయన్నారు. తొలగించిన 13 కోట్ల ఓట్లు ఆధారాలతో బయటపెట్టామని అన్నారు. ౡ×=పై పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని.. దేశ ప్రజల భవిషత్తు కోసమని స్పష్టం చేశారు. బీజేపీ మోదీ ప్రభుత్వం పౌరుల స్వేచ్ఛను కాలరాస్తోందని విమర్శించారు. క్లిష్ట సమయంలో తనకు అప్పజెప్పిన ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.

# నీరు లేక.. బోటింగ్ సాగక!



**హైదరాబాద్ :** దసరా సెలవుల నేపథ్యంలో గలగలపారే సెలయేరు నడుమ బోటు షికారు చేయాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న నగరవాసులకు నిరాశే ఎదురవుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు భార్య, పిల్లలు, బంధువులతో కలిసి వెళ్లి లాహిరి లాహిరి లాహిరి.. అంటూ సరదాగా బోటులో తిరిగివద్దామని భావించిన వారికి ఆయా ప్రాంతాల్లోని జలాశయాల్లో తగ్గిన నీటిమట్టాలు ఇంటికే పరిమితం చేస్తున్నాయి. నీటి ప్రవాహం పెరిగిన తర్వాత మాత్రమే బోటు ప్రయాణానికి రావాలని సూచిస్తున్నాయి.హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, జూపార్కులోని మీరాలం ట్యాంక్, సరూర్‌నగర్‌తోపాటు వరంగల్ భద్రకాళి గుడి, రామప్ప, లక్నవరం, కరీంనగర్, శ్రీశైలం, నాగార్జునసాగర్, నిజామాబాద్, కోహిల్‌సాగర్, సోమశిల, తదితర ప్రాంతాల్లో మొత్తం 25 బోటింగ్ యూనిట్లు నడుస్తున్నాయి. హుస్సేన్‌సాగర్, దుర్గంచెరువు లాంటి యూనిట్లలో ప్రతిరోజు 500-1000 మంది వరకు పర్యాటకులు బోటింగ్ చేస్తుండగా.. మరికొన్ని చోట్ల 500లోపు సందర్శిస్తున్నారు. కాగా, శ్రీశైలం-నాగార్జునసాగర్, శ్రీశైలం-సోమశిల లాంటి యాత్రలకు ప్రతిరోజు రెండువైపు 200 మంది వరకు పర్యటిస్తున్నారు.'ఎల్‌నినో'తో టూర్లకు బ్రేక్..!ఏటా వర్షాకాలంలో జూలై నుంచి మొదలుకుని జనవరి వరకు తెలంగాణ పర్యాటకశాఖ అధికారులు క్రూయిజ్ బోటు ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొస్తుంటారు. ఇందులో కొన్ని హైదరాబాద్ నుంచి బస్సు, బోటుతో కలిపి, మరికొన్ని వన్‌వే బోటు యాత్రలను నిర్వహిస్తుంటారు.

# కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు పాత గుత్తేదారులకే ఇవ్వాలా కొత్త టెండర్‌ని పిలవాలా

**హైదరాబాద్:** కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతుల పనులు పాత గుత్తేదారులకే ఇవ్వాలా లేక టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించాలా? అన్నదానిపై నీటిపారుదల శాఖ తర్జనభర్జనలు పడుతోంది. ఓ వైపు పాత గుత్తేదారులతో చర్చలు జరుపుతున్నా, మరోవైపు మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో అన్న ఆందోళనలో ఉంది. మేడిగడ్డ పునరుద్ధరణతో సహా మూడు బ్యారేజీల మరమ్మతులకు సుమారు రూ.2500 కోట్లు వ్యయమయ్యే అవకాశం ఉందని మొదట తాత్కాలికంగా అంచనా వేసినా, తాజాగా ఇంకా ఎక్కువ కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రాజెక్టు మరమ్మతులకు సంబంధించి డిజైన్లు, డ్రాయింగ్స్ పూర్తయితే కానీ అంచనాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. తాజా ధరలతో అంచనాలు తయారు చేయాల్సి ఉంది. బ్యారేజీల నిర్మాణ అంచనా ఖర్చులో 50-60 శాతానికి పైగా ఖర్చయ్యే పునరుద్ధరణ పనులను టెండర్? లేకుండా నామినేషన్?పై ఇస్తే వచ్చే సమస్యలను కూడా నీటిపారుదల శాఖ పరిశీలిస్తోంది. పైగా సిఫార్సుల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్న, ప్రభుత్వంపై కోర్టుకెళ్లిన వారికి ఇస్తే ఏమైనా ఇబ్బందులు వస్తాయా అని కూడా ఆలోచిస్తోంది. నిర్మాణం చేసిన సంస్థలకే



ఇవ్వడం వల్ల అన్నింటిపై అవగాహన ఉంటుందనే అభిప్రాయాన్ని కొందరు ఇంజినీర్లు వ్యక్తం చేస్తున్నారు.మరమ్మతుల ఖర్చులన్నీ భరించేది ఎవరుమేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగిన ఘటనపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీపై క్రిమినల్? చర్యకు సిఫార్సు చేయడంతోపాటు పునరుద్ధరణకు అయ్యే ఖర్చును కూడా సంస్థే భరించాలని నివేదికలో పేర్కొంది. బ్యారేజీ మరమ్మతు ఖర్చుని నిర్మాణ సంస్థే భరించాలని, లేదంటే ప్రభుత్వం వ్యయం చేసి నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? కూడా సిఫార్సు చేసింది. ఈ సంస్థకు పని పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రభుత్వం రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది.ఏడో బ్లాక్? దెబ్బతిన్నప్పుడు పునరుద్ధరణ బాధ్యత తమదే అని పేర్కొన్న ఎల్ అండ్ టీ, తర్వాత నిర్మాణం పూర్తయి వినియోగం కూడా జరిగిందని, ఈ బాధ్యత తమది కాదని పేర్కొంది. పెండింగ్?లో ఉన్న రూ.470 కోట్ల తుది బిల్లును చెల్లించాలని కూడా కోరింది. నిర్వహణ సమయంలోనే ప్రాజెక్టుకు మరమ్మతుల గురించి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, అప్పుడు పట్టించుకొని ఉంటే బ్యారేజీకి ఇంత తీవ్ర నష్టం జరిగేది కాదని ఇంజినీర్లు చెబుతున్నారు. డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్?లోనే ఉన్నందున గత ఒప్పందంలో తెలిపిన పనులకు మరమ్మతుల బాధ్యత ఈ సంస్థదేనని, అదనంగా పనులు చేయాల్సి వస్తే ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని ఇంజినీరింగ్? వర్గాలు పేర్కొంటున్నాయి.

## బెజవాడలో దసరా సందడి.. మహాలక్ష్మి అలంకారంలో కనకదుర్గ




**విజయవాడ:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన శనివారం కనకదుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఇంద్రకీలాద్రి జనసంద్రమైంది. తెల్లవారు జాము నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రస్తుతం అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు సహా ఇతర కనీస సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ సాయంత్రం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ఇంద్రకీలాద్రిని సందర్శించనున్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆ తర్వాత పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0' కార్యక్రమంలో ఆయన హాజరుకానున్నారు. ఇంద్రకీలాద్రి పరిసరాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

## అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు చేయూత – అభివృద్ధికి రూ.15 వేల కోట్ల రుణం



రాజధాని నిర్మాణానికి అవసరమైన రుణాలను అందించేందుకు ప్రపంచ బ్యాంకు , ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ఆసక్తి చూపాయి. ఈ అభివృద్ధిలో భాగంగా, ఏడీబీ అదనంగా రూ.15,000 కోట్ల రుణాన్ని మంజూరు చేయనుంది. ఇందులో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ చెరో రూ.7,500 కోట్లను సమకూర్చనున్నాయి. దీనికి సంబంధించిన ఆమోద ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. ఈ నిధులు 2031 సంవత్సరం వరకు దశలవారీగా విడుదల చేయనున్నాయి. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇప్పటికే రూ.15,000 కోట్ల ప్రాథమిక విడత నిధులను మంజూరు చేయగా, ప్రస్తుతం వీటిని రాజధానిలో వివిధ అభివృద్ధి పనుల కోసం ఉపయోగిస్తున్నారు. ప్రాజెక్టుల పురోగతిని బట్టి బ్యాంకులు ఈ నిధులను దశలవారీగా విడుదల చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టులో మొదటి దశ 2029 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, ఇతర ఆర్థిక సంస్థల నిధులతో చేపట్టే ప్రాజెక్టులను పర్యవేక్షించేందుకు, 'ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ' (పీఎంసీ) సంస్థను నియమించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్?డీఏ) టెండర్లను ఆహ్వానించింది. ప్రస్తుతం ఉన్న పీఎంసీ సంస్థతో ఒప్పందం 2027 జనవరిలో ముగియనున్న నేపథ్యంలో, తదుపరి సంస్థను ఎంపిక చేసేందుకు సీఆర్?డీఏ కొత్త టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రాజధానిలో ఇప్పటికే రూ.52,362.44 కోట్ల విలువైన 102 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. కృష్ణా నదిపై రెండు వంతెనలు: కృష్ణా నదిపై రెండు వంతెనలతో సహా, మొత్తం 141 ప్రాజెక్టులను చేపట్టేందుకు సీఆర్‌డీఏ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటి అంచనా వ్యయం రూ. 1,00,912 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటికే రూ.52,362 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, మిగిలిన ప్రాజెక్టులను దశలవారీగా చేపడతామని సీఆర్?డీఏ పేర్కొంది. ప్రధాన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ భవనాలు కాకుండా, ఇతర ప్రాజెక్టులను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ), హైబ్రిడ్ యాన్యుటీ,డిజైన్-బిల్డ్-ఫైనాన్స్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ (డీబీఎఫ్ఓటీ) వంటి నమూనాల ద్వారా అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులలో అమరావతి, ఇబ్రహీంపట్నం మధ్య కృష్ణా నదిపై నిచేపట్టేందుకు సీఆర్‌డీఏ ప్రణాళికలు సిద్ధం ర్మించనున్న ఒక ప్రతిష్టాత్మక వంతెన, అలాగే ప్రకాశం బ్యారేజీకి దిగువన నిర్మించనున్న ఒక ప్రత్యేక వంతెన ఉన్నాయి. ప్రభుత్వం 40 శాతం నిధులను 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్'గా అందిస్తుంది. ప్రకాశం బ్యారేజీకి దిగువన నిర్మించనున్న ఈ ప్రత్యేక వంతెనను రూ. 650 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. దీని డీపీఆర్?ను సిద్ధం చేయడానికి త్వరలో ఒక కన్సల్టెంట్‌ను నియమిస్తామని సీఆర్?డీఏ సూచించింది.

## అమరావతి ప్రాంతీయ భాగస్వామ్య సదస్సులో ఎంవోయూలు రూ.42,947 కోట్ల పెట్టుబడులు




**అమరావతి:** రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించేందుకు అరవై సంస్థలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. వీటి ద్వారా మొత్తం రూ. 42,947.74 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 56,653 మందికి ఉపాధి లభిస్తుందని ఆయా సంస్థలు తమ ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి. వీటిలో 41 ఒప్పందాలు అమరావతి ఆర్థిక ప్రాంతానికి (ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం జిల్లాలు) చెందినవి కాగా, మిగిలిన 19 ఒప్పందాలు ఇతర జిల్లా లకు సంబంధించినవి. విశాఖపట్నంలో జరగ నున్న భాగస్వామ్య సదస్సుకు, ముందు, శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం విశ్వవి ద్యాలయంలో నిర్వహించిన 'అమరావతి ప్రాం తీయ సదస్సు'లో ఈ ఒప్పందాలు కుదిరా యి. విశాఖపట్నం, కాకినాడలలో జరిగిన సద స్సుల్లో కుదిరిన ఒప్పందాలతో కలిపి, మొత్తం అవగాహన ఒప్పందాల సంఖ్య 106కు చేరుకుంది. వీటి ద్వారా సంస్థలు మొత్తం రూ. 68,702.35 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అమలులో ఉన్నందున, ఈ కార్యక్రమానికి మంత్రులు లేదా ప్రజా ప్రతినిధులు హాజరు కాలేదు. కుదిరిన ఒప్పందాలు, పెట్టుబడి ప్రతిపాదనలు : సింగపూర్‌కు చెందిన 'గ్రెటా గ్రూప్', ప్రకాశం జిల్లాలో ఖనిజాలు, రసాయనాలు, రీసైక్లింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేం దుకు రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఒప్పం దం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 2,750 మందికి ఉపాధి లభించనుంది. ఏపీసీఆర్‌డీఏ పరిధిలో 19 ఒప్పందాల ద్వారా రూ. 7,610 కోట్ల పెట్టుబడులు రానుండగా, దీనివల్ల 13,331 మందికి ఉపాధి కల్పిస్తారు. తిరుపతి జిల్లాలో 'హయ్యర్ అప్లయన్సెస్' రూ. 7,000 కోట్లు, 'కార్బన్ కాస్మో అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్'రూ. 4,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. గుంటూరు జిల్లాలో, బంగారు ఆభరణాల పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసేందుకు 'ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్' రూ. 3,000 కోట్లు, అలాగే 'ప్రగతి గ్రూప్' ఒక పారిశ్రామిక పార్కు కోసం రూ. 2,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించాయి. అలాగే, మనేపల్లి జ్యువెలరీ సంస్థ రూ.700 కోట్ల పెట్టుబడిని పెట్టనుంది. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా మొత్తం 12,000 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. అదనంగా పర్యాటక రంగంలో రూ.2,518.34 కోట్ల పెట్టుబడులతో 11 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. అమ రావతిలో విస్తృత అవకాశాలు: యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ మాట్లా డుతూ, అమరావతిలో ఉన్న పెట్టుబడి అవకాశా లను అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, "అమరావతి ఆర్థిక ప్రాంతంలో ప్రస్తుతం 46 ప్రాజెక్టులకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. మచిలీపట్నం ఓడరేవు ఈ ప్రాంతానికి కీలక అనుసంధాన కేంద్రంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ప్రకాశం జిల్లాలో బీపీసీఎల్ భారీ చమురు శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తోంది.

## వైఎస్ అవినాశ్ రెడ్డికి నోటీసులు అందించిన పులివెందుల పోలీసులు



**అమరావతి:** వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉన్నాయని, ఈ క్రమంలో ఎలాంటి ర్యాలీలు, సభలు, నిరసనలు చేపట్టవద్దని ఆ నోటీసులో పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఉదయం పులివెందుల టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురు షోత్తం రాజు స్థానిక వైసీపీ కార్యాలయంలో అవినాశ్ రెడ్డిని కలిసి ఈ నోటీసును అందజేశారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీసులు కోరారు. స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రశాం తంగా ముగిసేలా చూడటంలో భాగంగానే ఈ నోటీసులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని... ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మిథున్ రెడ్డి ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి




**పుంగనూరు:** పుంగనూరులో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన హింసపై టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ తీవ్రస్థాయిలో స్పందించారు. దాడులు, బెదిరింపులతో నామినేషన్ల ప్రక్రియను అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. ఏకగ్రీ వాలను నిరోధించేందుకు హింసను ఆశ్ర యించడం వైసీపీకి అలవాటేనని, పుంగ నూరులో అదే పునరావృతం చేశారని విమర్శించారు. ఒక్క నామినేషన్ కోసం వందలాది మంది ఎందుకు వచ్చారని బొండా ఉమ ప్రశ్నించారు. కార్లలో కత్తులు, కర్రలు, రాళ్లు తీసుకువచ్చి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని మండిపడ్డారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి హింసనే నమ్ముకున్నారని, కూటమి ప్రభుత్వంలోనూ తమ దాడులు కొనసాగుతాయనే సందేశం పంపారని ధ్వజమెత్తారు. మిథున్ రెడ్డి ఎంపీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిపై టెర్రర్ చట్టం (టాడా) కింద కేసులు నమోదు చేయాలని కోరారు. బెదిరింపులకు పాల్పడే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఉమ హెచ్చరించారు. స్థానిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, పుంగనూరులో నామినేషన్ కేంద్రం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఎంపీ మిథున్ రెడ్డి భారీ కాన్వాయ్‌తో రావడమే ఘర్షణలకు కారణమైందని పోలీసు వర్గాలు అధికారికంగా తెలిపిన విషయం తెలిసిందే. అయితే, తమ అభ్యర్థులు నామినేషన్ వేయకుండా టీడీపీనే కుట్రపూరితంగా దాడి చేసిందని వైసీపీ ఆరోపిస్తోంది. ఈ ఘటనలపై ఇరు పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి.

## మున్సిపల్ ఎన్నికలు.. మేయర్ అభ్యర్థులపై ఉత్కంఠ.. సీఎం నిర్ణయంపై ఆసక్తి

అమరావతి, అక్టోబరు 17 : తెలుగుదేశం పార్టీలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారు. (శనివారం) దశల వారీగా మిగిలిన అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. 4 కార్పొరేషన్లకు మేయర్లు, 49 మున్సిపాల్టీలకు ఛైర్ పర్సన్‌లను తెలుగుదేశం పార్టీ ప్రకటించాల్సి ఉంది. గుంటూరు, ఒంగోలు, మచిలీపట్నం, మంగళగిరి మేయర్ అభ్యర్థులను కూడా ప్రకటించాల్సి ఉంది. ఆయా అభ్యర్థుల ఎంపికపై ఐవీఆర్ఎస్ సర్వేలు కొనసాగుతున్నాయి. ఆయా వార్డుల వారీగాను అభ్యర్థులను జిల్లా నాయకత్వం ప్రకటించాల్సి ఉంది. వార్డుల అభ్యర్థులపై జిల్లాల్లో కూటమి నేతలు ఇప్పటికే ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. నామినేషన్లకు (ఆదివారం) చివరి తేదీ కావడంతో ఈరోజులోగా పూర్తిస్థాయిలో అభ్యర్థుల జాబితాను కొలిక్కి తెచ్చే పనిలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బిజీగా ఉన్నారు. ఏపీలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల ఎంపికపై సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. గుంటూరు, ఒంగోలు, మచిలీపట్నం, మంగళగిరి సహా నాలుగు కార్పొరేషన్ల మేయర్ అభ్యర్థులతో పాటు 49 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. నామినేషన్లకు రేపే చివరి తేదీ కావడంతో అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే ప్రక్రియ కొనసాగుతోంది.




తూర్పుగోదావరి జిల్లాలో రాజకీయ వ్యూహం మొదలుపెట్టిన టీడీపీ నేతలుమున్సిపల్ ఎన్నికల నామినేషన్ వేళ తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతలు రాజకీయ వ్యూహం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే కొవ్వూరులో టీడీపీలో వైసీపీ నేతలు చేరుతున్నారు. టీడీపీ కొవ్వూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా కంటమణి విజయలక్ష్మి నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి వెనక్కు తగ్గుతున్నా వైసీపీ నేతలుమరోవైపు.. మున్సిపల్ ఎలక్షన్‌లో పోటీ చేయడానికి వైసీపీ నేతలు వెనక్కు తగ్గుతున్నారు. తొలుత ప్రకటించిన వైసీపీ కొవ్వూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి మన్నే పద్మ పోటీకి దూరంగా ఉన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. పద్మను అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె పోటీ చేయడానికి ఇష్టపడకపోవడంతో మరో అభ్యర్థిని నిలబెట్టడానికి రంగంలోకి వైసీపీ ముఖ్య నేతలు దిగారు. వార్డు మెంబర్లు కూడా ఈ ఎన్నికల్లో నామినేషన్ వేయడానికి వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయోమయ స్థితిలో వైసీపీ కొవ్వూరు నాయకులు ఉన్నారు.

## పులివెందులలో కాల్పులు.. నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత

**అమరావతి:** పులివెందులలో స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద ఉద్రిక్తత వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట జనాన్ని చెదరగొట్టేందుకు గాల్లోకి పోలీసుల కాల్పులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడి కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో పులివెందులలో ఒక్కసారిగా కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల కోసం పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం మొదలైంది. పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో గుంపును చెదరగొట్టి, శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఈ ఉద్రిక్తతలకు కారణమని తెలుస్తోంది.
ఘటన అనంతరం పులివెందులలో భారీగా పోలీసులను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ కాకుండా చర్యలు చేపట్టారు.




## మిథున్ రెడ్డిపై దాడి హేయం



**పుంగనూరు:** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో జరిగిన దాడిని వైసీపీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక తీవ్రంగా ఖండించారు. ఆయనపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఆమె అభివర్ణించారు. ప్రస్తుత అధికార కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నేతలు, అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో ఏకగ్రీవాల కోసం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజా మద్దతు కోల్పోతామన్న భయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని బుట్టా రేణుక విమర్శించారు. వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకోవడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. మిథున్ రెడ్డిపై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, హింసకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# దిల్లీ నిరసనలు: నేహా బోరా విడుదల- ఇంకా కస్టడీలోనే అభిజీత్ దీప్కే



**న్యూ ఢిల్లీ :** దిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో జరిగిన 'లెహ్రా దో తిరంగా' నిరసన ప్రదర్శనకు ముందు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను, అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షురాలు నేహా బోరాను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ క్రమంలో నేహా బోరాను శనివారం తెల్లవారుజామున విడుదల చేయగా, దీప్కేను మాత్రంశాంతిభద్రతలకు భంగం జరిగిందనే ఆరోపణలతో ఆయనపై భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అయితే, పోలీస్ యాక్ట్?లోని పలు సెక్షన్ల కింద డిటెన్షన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తర్వాత నేహా బోరాను పోలీసులు విడుదల చేశారు. అంతకుముందు, నేహా అరెస్టుకు సంబంధించి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) పలు కీలక విషయాలు వెల్లడించింది. నేహా బోరాను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత ఐదు గంటల పాటు దిల్లీ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు తిప్పారని ఆరోపించింది. అనంతరం ఆర్.కె. పురం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని పేర్కొంది. నేహా బోరాను కలవడానికి లాయర్లు అర్ధరాత్రి సమయంలో పోలీసు స్టేషన్?కు వెళ్లినప్పటికీ ఆమెను కలవడానికి పోలీసులు అనుమతించలేదని తెలిపింది. ఆమెను ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై స్పష్టత ఇవ్వలేదని, గత కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో ఉన్నారని తెలిసినప్పటికీ మందులు ఇవ్వడానికి నిరాకరించారని ఆరోపించింది.'దీప్కేను ఎక్కడ ఉంచారో వెంటనే చెప్పాలి'ఇదిలా ఉండగా, దీప్కే నిర్బంధంపై సీజేపీ ఆందోళన వ్యక్తం చేసింది. అభిజీత్? దీప్కేను అదుపులోకి తీసుకుని 8 గంటలు గడిచిన తర్వాత కూడా అతని ఆచూకీ తెలియరాలేదని తెలిపింది. ఆయన నిర్బంధానికి గల కారణాలను తమ బృందానికి గానీ, లాయర్లకు గానీ తెలియజేయలేదని ఆరోపించింది. ఆయన గురించి తెలుసుకోవడానికి స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, దీప్కే అక్కడ లేరని తెలిసినట్లు సీజేపీ నేత అజింక్య షిండే తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం రాత్రి మీడియాతో మాట్లాడారు. మరోవైపు శుక్రవారం, చేతిలో జాతీయ జెండా పట్టుకుని ఇంటి నుంచి బయటకు వస్తున్న సమయంలో అభిజిత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సీజేపీ వెల్లడించింది. ఆ తర్వాత ఆయన్ను రహస్య ప్రాంతానికి తరలించారని ఆరోపించింది. జాతీయ జెండాను చేతపట్టడం నేరమా? అని సీజేపీ ప్రశ్నించింది. దీప్కేను ఏ కారణంతో అదుపులోకి తీసుకున్నారు, ప్రస్తుతం ఆయన్ను ఎక్కడ ఉంచారో వెంటనే చెప్పాలని డిమాండ్ చేసింది. కన్నాట్ ప్లేస్‌లో ఘర్షణ వాతావరణం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు తదితర ఆరోపణలపై గత కొద్దిరోజులుగా తీవ్ర వివాదం చెలరేగింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని సీజేపీ నిరసనలు తెలుపుతోంది. ఈ క్రమంలో దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఎలాంటి నిరసనలు తెలపడానికి వీళ్లేదని, ఆ ప్రాంతాన్ని డీనోటిఫై చేస్తూ పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు. అయినప్పటికీ, సీజేపీ కార్యకర్తలు జాతీయ జెండాను చేతపట్టుకుని ఆ ప్రాంతానికి వెళ్లారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అందుకు నిరసనగా సీజేపీ శుక్రవారం కనాట్ ప్లేస్ వద్ద 'లెహ్రా దో తిరంగా' ర్యాలీకి పిలుపునిచ్చింది. కానీ, అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ, సీజేపీ మద్దతుదారులు, పలు విద్యార్థి సంఘాల సభ్యులు వెనక్కి తగ్గలేదు. జాతీయ పతాకాలను రెపరెపలాడిస్తూ కనాట్ ప్లేస్ అంతర వలయంలో నడుచుకుంటూ వెళ్లి, జైహింద్, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. మరికొందరు జాతీయ గీతాన్ని ఆలపించారు. హౌస్ వంటి ప్రాంతాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతాలన్నీ త్రివర్ణమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా, ఆ ప్రాంతంలో స్వల్ప ఘర్షణలు తలెత్తాయి.

## పిల్లలకూ ఇంటర్నెట్ వాడుకునే హక్కుంది.. సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూ ఢిల్లీ :** ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవడం ప్రతి వ్యక్తి ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిల్లలకు కూడా వారి వయసుతో సంబంధం లేకుండా ఈ హక్కు ఉంటుందని వెల్లడించింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత పేరుతో వారికి పూర్తిగా ఇంటర్నెట్‌ను దూరం చేయడం సరైన పరిష్కారం కాదని అభిప్రాయపడింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది భారత రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణంలోని భావప్రకటన స్వేచ్ఛకు ఇంటర్నెట్ వినియోగంతో సంబంధం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇంటర్నెట్ ద్వారా సమాచారాన్ని తెలుసుకోవడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం, ఇతరులతో ఆలోచనలను పంచుకోవడం సాధ్యమవుతుందని వివరించింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో నివసించే అనేక మంది పిల్లలకు విద్య, సమాచారం పొందేందుకు ఇంటర్నెట్ ఒక్కటే ప్రధాన మార్గమని గుర్తు చేసింది ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు తమలాంటి వారితో పరిచయాలు పెంచుకోవడానికి, సామాజికంగా అనుసంధాన మయ్యేందుకు కూడా ఇంటర్నెట్ ఉపయోగ పడుతుందని తెలిపింది (. పిల్లల ఆన్‌లైన్ భద్రతపై ఆందోళనలు ఉన్నప్పటికీ, వారందరికీ ఇంటర్నెట్‌ను పూర్తిగా నిషేధించడం సరైన మార్గం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. హానికరమైన సమాచారాన్ని గుర్తించి తొలగించడంలో సామాజిక మాధ్యమ సంస్థలు విఫలమైతే, దానికి పిల్లలను బాధ్యులుగా చూడటం సరికాదని పేర్కొంది. పిల్లల భద్రత కోసం తగిన నియంత్రణలు అవసరమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సోషల్ మీడియా ఖాతాలకు ప్రత్యేక 'చైల్డ్ మోడ్'ను ప్రవేశపెట్టే అవకాశాన్ని ప్రస్తావించింది.

## సీఆర్పీఎఫ్‌ను కొట్టిన మహిళా యూట్యూబర్.. కేసు నమోదు చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలో లెహ్రా దో తిరంగా నిరసన ప్రదర్శన జరిగిన విషయం తెలిసిందే. పాలికా బజార్ వద్ద జరిగిన నిరసనలో ఓ మహిళా యూట్యూబర్.. పారామిలిటరీ సైనికుడిపై చేయి చేసుకున్నారు. సెంట్రల్ ఢిల్లీలోని రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న గేట్ నెంబర్ 6 దగ్గర ఈ ఘటన జరిగింది. సీఆర్పీఎఫ్ జవాను, అక్కడ ఉన్న గుంపు మధ్య వాగ్వాదం జరిగింది. ఆ సమయంలో ఓ మహిళ జవాన్ చెంపపై కొట్టింది. నిరసన పేరుతో పోలీసులు, పారామిలిటరీ దళాలపై దాడి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఓ సీఆర్పీఎఫ్ జవాన్‌ను కొట్టిన ఘటనకు చెందిన వీడియోను ఢిల్లీ పోలీసులు రిలీజ్ చేశారు. దాడిలో పాల్గొన్న నిరసనకారులు, యూట్యూబర్లను గుర్తిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పారు.

# 'న్యాయం కోసం నిలబడండి'- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన

**న్యూ ఢిల్లీ :** న్యాయవిద్య పూర్తి చేసుకుని వృత్తిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులపై దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ అన్నారు. న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలని, వ్యక్తుల స్వేచ్ఛను కాపాడాలని సూచించారు. వృత్తిలో నిజాయతీగా ఉంటూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం కర్ణాటక బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ 34వ స్నాతకోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. న్యాయవిద్య అంటే చట్టాలను చదివి తెలుసుకోవడం మాత్రమే కాదని చెప్పారు. విభిన్న అభిప్రాయాలను అర్థం చేసుకోవడం, సమాజానికి సేవ చేయడం కూడా అందులో భాగమని వివరించారు. న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూనే, వారి నుంచి



ఎన్నో ఆశిస్తున్నానని సూర్యకాంత్ అన్నారు. చట్టాలపై అవగాహన ఉండటంతో పాటు, న్యాయం కోసం నిలబడే ధైర్యం కూడా న్యాయవాదులకు ఉండాలని చెప్పారు. తమ సమస్యలను చెప్పుకోలేని వారి మాటలను కూడా ఓపికగా వినాలని సూచించారు. న్యాయవృత్తి అంత సులభమైనది కాదని సీజేఐ అన్నారు. చట్టాలు, గత తీర్పులపై పట్టు సాధించడంతో పాటు, సరైన విషయాల కోసం ధైర్యంగా పోరాడాలని చెప్పారు. ఇతరుల బాధలను అర్థం చేసుకునే గుణం కూడా ఉండాలని సూచించారు. వృత్తిలో సౌలభ్యం కోసం తమ సూత్రాలను పక్కన పెట్టకూడదని, సులభమైన మార్గాల కోసం తప్పు నిర్ణయాలు తీసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. చదువుకున్న విద్యాసంస్థలో నేర్చుకున్న విలువలను జీవితాంతం గుర్తుంచుకోవాలని చెప్పారు. న్యాయవాద వృత్తి ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు తీసుకురావచ్చని సూర్యకాంత్ తెలిపారు. అన్యాయానికి గురైన వారికి న్యాయం చేయడం, వ్యక్తుల స్వేచ్ఛను కాపాడటం, రాజ్యాంగాన్ని గౌరవించడం ద్వారా ఎంతో సంతృప్తి పొందవచ్చని అన్నారు. విద్యార్థులు న్యాయవాదులుగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికే పరిమితం కాకూడదని సీజేఐ సూచించారు. దేశానికి, సమాజానికి కూడా తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవిద్య పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్న విద్యార్థులు కేవలం చట్టపరమైన విషయాల్లోనే కాకుండా, ప్రజల్లో ఆశలు నింపే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## నిలకడగా అడ్వాణీ ఆరోగ్యం- హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఆసుపత్రి

**న్యూ ఢిల్లీ :** ఛాతీ ఇన్‌ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత, మాజీ ఉపప్రధానమంత్రి ఎల్‌కే అడ్వాణీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపాయి. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురైన అడ్వాణీని ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆయన న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది. 98 ఏళ్ల వయసున్న అడ్వాణీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మేలో కూడా వయో సంబంధిత సమస్యలతో ఆయన ఇదే ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా అడ్వాణీ నివాసానికి వెళ్లి ఆశీర్వాదాలు తీసుకున్నారు.



మోదీతో అప్యాయంగా మాట్లాడిన అడ్వాణీ కొద్ది రోజుల వ్యవధిలోనే మళ్లీ ఆసుపత్రిలో చేరారు. అయితే, అడ్వాణీ హెల్త్ కండీషన్ గురించి తెలుసుకున్న పలువురు రాజీకీయ నేతలు, ఆయన అభిమానులు అడ్వాణీ త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు. బీజేపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరుఎల్?కే అడ్వాణీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అడ్వాణీ. దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కీలక పాత్ర పోషించారు. అంతేకాదు, కేంద్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన అగ్ర నాయకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రారంభంలో ఒక చిన్న రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని, దేశంలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం. 1927 నవంబర్ 8న ఉమ్మడి భారతదేశంలోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్?లో ఉంది) నగరంలో జన్మించిన అడ్వాణీ, చిన్న వయసులోనే దేశ విభజన తర్వాత భారతదేశానికి వలస వచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి నిబద్ధత గల నాయకుడిగా ఎదిగారు. దేశవ్యాప్తంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేయడంలో అడ్వాణీ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1990లో ఆయన చేపట్టిన దేశవ్యాప్త రామ రథయాత్ర భారత రాజకీయాల్లోనే ఒక చరిత్రాత్మక మలుపుగా నిలిచింది. అంతేకాదు, బీజేపీ రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించడంలో సహాయపడింది. అలా బీజేపీ చరిత్రలోనే అత్యంత ప్రముఖ నాయకుల్లో ఒకరిగా నిలిచారు.

## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత 20 మంది పోలీసుల కిడ్నాప్



**పాకిస్థాన్:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలోచ్ వేర్పాటువాదు లుగా అనుమానిస్తున్న కొందరు సాయుధులు, శిక్షణలో ఉన్న 20 మంది పోలీసు సిబ్బందిని అపహరించారు. శుక్రవారం సాయంత్రం మస్తుంగ్ జిల్లాలోని గోర్గినా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కలాత్ రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ నుంచి సెలవుపై తమ స్వగ్రామాలకు వెళుతున్న పోలీస్ రిక్రూట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌ను సాయుధులు అడ్డగించి, వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పాకిస్థాన్ భద్రతా బలగాలు, అపహరణకు గురైన పోలీసుల ఆచూకీ కోసం భారీ గాలింపు చర్యలు చేపట్టాయి. మస్తుంగ్ జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశాయి. ఇదే క్రమంలో, టర్బత్ సమీపంలో కొన్ని సరుకు రవాణా ట్రక్కులకు కూడా బలోచ్ వేర్పాటువాదులు నిప్పుపెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## 'ఫుట్‌పాత్ ఏర్పాటు చేయకపోతే ధర్నాకు దిగుతాం'.. సుప్రీంకోర్టు హెచ్చరిక




**ఢిల్లీ :** అధికార యంత్రాంగంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు వద్ద పాదచారుల కోసం ఫుట్‌పాత్, రోడ్డు దాటేందుకు క్రాసింగ్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. త్వరలోనే ఆ సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణలోగా ఏర్పాటుచేయకపోతే.. తామే అక్కడ స్వయంగా ధర్నాకు దిగుతామని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కేవీ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం హెచ్చరించింది. పనులు పూర్తయ్యేదాకా అక్కడి నుంచి కదిలేదే లేదని వ్యాఖ్యానించింది. అవసరమైతే ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా కోర్టుకు పిలిపిస్తామని స్పష్టం చేసింది. సురక్షితమైన ఫుట్‌పాత్‌లు పౌరుల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయస్థానం తెలిపింది. ఇవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(జీవించే హక్కు), 19(1)(డీ) (స్వేచ్ఛగా తిరిగే హక్కు)కు సంబంధించిన అంశాలని వివరించింది. పాదచారుల హక్కులే తొలి ప్రాధాన్యమన్న ధర్మాసనం.. వాహన రాకపోకల కంటే వాటికే పెద్దపీట వేయాలని పేర్కొంది.

## 'మార్చ్ ఫర్ డెమోక్రసీ, మార్చ్ ఫర్ జస్టిస్'- చలో దిల్లీకి రాహుల్ గాంధీ పిలుపు

**దిల్లీ:** సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దిల్లీలో నిరసనలకు ఇం డియా కూటమి సిద్ధమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం పనితీరుకు వ్యతిరేకంగా సోమవారం మధ్యాహ్నం కన్నాట్ ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు సాగే 'చలో దిల్లీ' నిరసన యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. 'ప్రజాస్వామ్యం కోసం యాత్ర. న్యాయం కోసం యాత్ర. చలో దిల్లీ' అని రాహుల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రజలు తమంతట తామే రోడ్లపైకి వస్తున్నారు : కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఎన్నికల అక్రమాల ఆరోపణలపై వినతిపత్రం సమర్పించేందుకు తనను కలవాలన్న ఇండియా కూటమి నిర్ణయాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించడంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ స్పందించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఈ ఉద్యమంలో చేరుతున్నారని పేర్కొన్నారు. తాము నిరసన చేపట్టాలని ముందుగానే నిర్ణయించామని అన్నారు. పార్టీ ఇచ్చే ఎలాంటి



ఆదేశాలనైనా ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటిస్తారని తెలిపారు. అయితే ప్రజలు తమంతట తామే రోడ్లపైకి వస్తున్నారని, దేశవ్యాప్తంగా ప్రతి చోటా ఇదొక స్వచ్ఛంద ఉద్యమంగా మారుతోందని వెల్లడించారు. 'దిల్లీ పోలీసులు సుప్రీం తీర్పును విస్మరిస్తున్నారు'ఇండియా కూటమి సుప్రీంకోర్టు వరకు చేపట్టబోయే మార్చ్‌పై కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథుర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. "మేము ఒక రాజకీయ పార్టీగానో, వ్యక్తులుగానో, పురుషులుగానో, మహిళలుగానో లేదా ఏ రాష్ట్రం, కులం, మతం, వర్గానికి చెందినవారిగానో కాకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని విశ్వసించే పౌరులుగా సుప్రీంకోర్టు వరకు పాదయాత్ర చేస్తాం. రాహుల్ గాంధీ, ఇండియా బ్లాక్ నాయకులు, ప్రజలు ఈ మార్చ్‌లో పాల్గొంటారు. దిల్లీ మునుపెన్నడూ చూడని స్థాయిలో ఈ నిరసన జరుగుతుంది. హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని పోలీసులు సుప్రీంకోర్టు తీర్పును విస్మరిస్తున్నారు. మెట్రో స్టేషన్లను మూసివేస్తున్నారు. రోడ్డు మార్గాలను బ్లాక్ చేస్తున్నారు. దిల్లీ వ్యాప్తంగా భారీ సంఖ్యలో పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించడం ద్వారా నిరసనలకు వచ్చే ప్రజలను ఆపడానికి ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ మేము (ఇండియా కూటమి) వెనకడుగు వేయం. " అని జేబీ మాథుర్ పేర్కొన్నారు. అందుకే ఫారం- 6ను ప్రవేశపెట్టిందని విమర్శించారు. కొత్త ఓటర్ల పేర్లను తొలగించడానికి ఎస్ఐఆర్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. తాము ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పోరాడతామని స్పష్టం చేశారు

# సంపాదకీయం



## రాకాసి బొగ్గు కోసం 'రామప్ప' బలి?

తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'గ్లోబల్ సమ్మిట్-2.0'లో రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడి అవకాశాలతోపాటు చరిత్ర, సంస్కృతి, కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తెలంగాణ గర్వానికి ప్రతీకగా నిలవనుంది. కానీ, ప్రపంచానికి రామప్ప గొప్పతనాన్ని చూపించాలనుకుంటున్న ప్రభుత్వం, అదే రామప్ప భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళనలకు సమాధానం చెప్పగలదా? ఒకవైపు కాకతీయుల కళావైభవాన్ని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించే ప్రయత్నాలు జరుగుతుంటే, మరోవైపు రామప్ప సమీపంలో ప్రతిపాదించిన ఓపెన్‌కాస్ట్ గని ప్రభావాలపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ వైరుధ్యమే ఇప్పుడు కీలకమైన ప్రశ్నను ముందుకు తెస్తోంది: రామప్పను ప్రపంచానికి పరిచయం చేయడం ఎంత ముఖ్యమో, దాన్ని కాపాడటం అంతకంటే ముఖ్యం కాదా? తెలంగాణలోని ములుగు జిల్లా వెంకటాపూర్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) ప్రతిపాదించిన పివి నరసింహారావు (పివిఎన్ఆర్) ఓపెన్‌కాస్ట్ గని చిన్న ప్రాజెక్టు కాదు. కేంద్ర పర్యావరణ మదింపు రికార్డుల ప్రకారం, ఏడాదికి 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడంతోపాటు, గరిష్ఠంగా 37.5 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. గని లీజు విస్తీర్ణం సుమారు 1,071 హెక్టార్లు. 2021 మార్చిలో కేంద్ర పర్యావరణ మదింపు కమిటీ సమావేశపు వివరాల్లో 931 మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బొగ్గువల్ల విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక అవసరాలు, ఉపాధి, ప్రభుత్వ ఆదాయానికి ప్రయోజనాలు ఉండవచ్చు. వాటిని కొట్టిపారేయలేం. కానీ ఆర్థిక లాభాలతోపాటు పర్యావరణం, స్థానిక ప్రజలు భరించాల్సిన ఖర్చును కూడా లెక్కలోకి తీసుకోవాలి. రామప్ప కేవలం పర్యాటక ప్రదేశం కాదు. దాని శిల్పకళ, నిర్మాణ పద్ధతులు కాకతీయుల ప్రతిభకు సాక్ష్యాలు. దేవాలయంతోపాటు సరస్సు, పరిసర గ్రామాలు, అక్కడి జీవన సంప్రదాయాలూ ఈ ప్రాంత ప్రత్యేకతలో భాగమే. ప్రతిపాదిత గని రామప్ప దేవాలయానికి, సరస్సుకు సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉందని నివేదికల్లో పేర్కొంటున్నారు. అయితే, దూరం ఒక్కటే ప్రమాదానికి రుజువు కాదు; భద్రతకు హామీ కూడా కాదు. భౌగోళిక నిర్మాణాలు, భూగర్భజలాల ప్రవాహం, పేలుళ్ల ప్రభావం, సరస్సు కట్ట స్థిరత్వం, ఇతర గనుల సమష్టి ప్రభావాలను పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితి తెలుస్తుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటికె), సూరత్కల్ అధికారిక రికార్డుల ప్రకారం, సింగరేణి ప్రాయోజకత్వంలో 2020లో వెంకటాపూర్ ప్రతిపాదిత గని వల్ల ఏర్పడే భూకంపనాలపై అధ్యయనం జరిగింది. రామప్పకు సంబంధించిన భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) నిరభ్యంతర పత్రం, గనుల భద్రత డైరెక్టరేట్ (డిజిఎంఎస్) అనుమతుల ప్రక్రియకు సాంకేతిక ఆధారాలు అందించడం దీని ఉద్దేశం. అలాగే, ప్రతిపాదిత పివిఎన్ఆర్, కెటికె ఒసి - 111 గనుల వల్ల రామప్ప వారసత్వంపై పడే ప్రభావాలను పరిశీలించేందుకు జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధనా సంస్థ (ఎన్ఇఇఆర్ఐ) 2021 -2023 మధ్య అధ్యయనం నిర్వహించినట్లు తన అధికారిక రికార్డుల్లో పేర్కొంది. అయితే, అధ్యయనాలు జరిగాయనే కారణంతో అన్ని ప్రమాదాలూ తొలగిపోయాయని చెప్పలేం. వాటి పూర్తి నివేదికలు, కొలతలు, ఉపయోగించిన ప్రమాణాలు, అధ్యయన పరిమితులు, సిఫారసులను పరిశీలించాలి. 2023లో ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన కథనం ప్రకారం, ఎన్ఇఇఆర్ఐ, ఎన్ఐటికె అధ్యయనాల ఆధారంగా ఏఎస్ఐ పరిశీలన జరిపి, క్షేత్రస్థాయి కొలతల్లో అనుమతించిన పరిమితులకు మించిన ప్రభావాలు కనిపించలేదని, గని తవ్వకాలకు అభ్యంతరం లేదని నివేదిక పేర్కొన్నట్లు వార్త వచ్చింది. అదే కథనం ప్రకారం, పాలంపేట ప్రత్యేక అభివృద్ధి ప్రాధికార సంస్థ (పిఎస్‌డిఏ), కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్‌తో సంప్రదింపుల అనంతరం భూకంపనాలు, దేవాలయపు ఇసుక పెట్టె పునాదిపై భూగర్భజలాల ప్రభావం వంటి అంశాలపై 15 సాంకేతిక ప్రశ్నలకు సమాధానాలు కోరింది. ఈ వివరాలను సమతుల్యంగా చూడాలి. కొన్ని ప్రాంతాల్లో తీసుకున్న కొలతలు అనుమతించిన పరిమితుల్లో ఉన్నా, దీర్ఘకాలిక ప్రభావాలు లేదా భూగర్భజలాల మార్పులపై మరిన్ని ప్రశ్నలు ఉండవచ్చు. అదే సమయంలో, ప్రశ్నలకు సమాధానాలు లేవని చెప్పి దేవాలయం తప్పకుండా దెబ్బతింటుందని నిర్ధారించలేం. అందుకే ఎన్ఇఇఆర్ఐ, ఎన్ఐటికె పూర్తి నివేదికలతోపాటు ఏఎస్ఐ నిర్ణయానికి సంబంధించిన అసలు పత్రాలు ప్రజలకు అందుబాటులోకి రావాలి. గని తవ్వకాల వల్ల రామప్ప సరస్సు మట్టి కట్ట స్థిరత్వం దెబ్బతింటుందా? భూమిలోని సహజ రేఖలు, రాళ్ల పగుళ్ల ద్వారా నీటి ప్రవాహం మారుతుందా? భూగర్భజలాల మార్పులు దేవాలయపు ఇసుక పెట్టె పునాదిపై ప్రభావం చూపుతాయా? అనే ప్రశ్నలను విమర్శకులు లేవనెత్తుతున్నారు. ఇవి శాస్త్రీయంగా పరిశీలించాల్సిన అంశాలు. గని వల్ల భూగర్భజలాల ప్రవాహం మారే అవకాశం ఉందనడం, సరస్సు కట్ట తప్పకుండా తెగిపోతుందని చెప్పడం ఒకటి కాదు. అలాగే, సరైన అధ్యయనం లేకుండానే ప్రమాదం లేదని తేల్చేయడమూ సరికాదు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) పరిశీలనల వివరాలు, వివిధ కాలాల్లో భూగర్భజలాల కొలతలు, గని ప్రాంతానికి సరస్సు నీటి సేకరణ ప్రాంతానికి మధ్య ఉన్న సంబంధం, నీరు ఇంకిపోయే మార్గాలు, కట్ట స్థిరత్వంపై చేసిన అంచనాలను బహిర్గతం చేయాలి. పరిసరాల్లోని ఇతర గనుల ప్రభావాన్నీ కలిపి పరిశీలించాలి. పేలుళ్ల వల్ల వచ్చే కంపనాల విషయంలోనూ తవ్వకాలకు ముందు దేవాలయ నిర్మాణ స్థితిని నమోదు చేయాలి. వర్తించే ప్రమాణాలను ప్రకటించాలి. నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. కొలతలు, రికార్డులను స్వతంత్ర నిపుణులు పరిశీలించగలిగేలా అందుబాటులో ఉంచాలి. సిఇఎస్ఎస్ 2024 -25 వార్షిక నివేదికలోని వ్యయ-ప్రయోజన విశ్లేషణ ప్రకారం, గనుల వల్ల ఆర్థిక ప్రయోజనాలు లభించే అవకాశం ఉన్నప్పటికీ, ముఖ్యంగా కర్బన ఉద్గారాలకు సంబంధించిన పర్యావరణ ఖర్చులు గణనీయంగా ఉంటాయి. లెక్కించగలిగిన సామాజిక ఖర్చులు, ఆర్థిక ప్రయోజనాలకు దాదాపు సమానంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. కొన్ని ఖర్చులు, ప్రయోజనాలను లెక్కించడం సాధ్యం కాలేదని, కొన్ని సామాజిక, పర్యావరణ నష్టాలు గని మూసివేసిన తర్వాత కూడా కొనసాగవచ్చని తెలిపింది. దీన్ని సిఇఎస్ఎస్ గని అసురక్షితమని తేల్చినట్లు అర్థం చేసుకోకూడదు. అన్ని గనులనూ నిషేధించాలని ఆ సంస్థ సిఫారసు చేసిందని కూడా చెప్పలేం. అయితే, ఆర్థిక లాభాల లెక్కల్లో ప్రజలు, పర్యావరణం భరించే మొత్తం ఖర్చు కనిపించకపోవచ్చనే విషయాన్ని ఈ అధ్యయనం గుర్తుచేస్తోంది. సిఇఎస్ఎస్ పూర్తి నివేదికను, దాని పరిశోధనా పద్ధతులు, నిర్ధారణలు, సూచనలతో సహా బహిర్గతం చేయాలి. ఇప్పుడు అవసరమైనది పరస్పర విరుద్ధమైన ప్రకటనలు కాదు; పూర్తి సమాచారం. ఎన్ఇఇఆర్ఐ, ఎన్ఐటికె నివేదికలు, ఏఎస్ఐ అసలు పత్రాలు, జిఎస్ఐ పరిశీలనలు, సిఇఎస్ఎస్ అధ్యయనం, పర్యావరణ మదింపు వివరాలు, అటవీ భూముల మళ్లింపు అనుమతుల ప్రస్తుత స్థితిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

# పంజాబ్‌లో డ్రగ్ మాఫియా పంజా

పంజాబ్‌లో మాదకద్రవ్యాల పులిపంజా ఎన్నో జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. యువత దీనికి బానిసై చిత్తయిపోతుండగా, దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలు సాగించే సాహసవంతుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రముఖ సామాజిక ఉద్యమనేత పర్వీందర్ సింగ్ ఝోటా మంగళవారం ఉదయం ఒక ఫార్మాసిస్ట్ చేతిలో హత్యకు గురికావడం తీవ్ర సంచలనం కలిగించింది. పర్వీందర్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు అతని తండ్రి ఒప్పుకోలేదు సరికదా, గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ బంద్‌కు పిలుపు ఇచ్చారు. దాదాపు అన్ని వర్గాల నుంచి ఈ బంద్‌కు పూర్తి మద్దతు లభించింది. కాంగ్రెస్, బిజెపి, శిరోమణి అకాలీదళ్, వారిస్ పంజాబ్ దే వంటి రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, మత సంస్థలు బంద్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి. పర్వీందర్ సింగ్ గతంలో మాదక ద్రవ్యాల బానిసైనవారే. ఆ వ్యసనాన్ని విడిచిపెట్టి పరివర్తనం చెందారు. మాదక ద్రవ్యాల అక్రమ విక్రయాలను అడ్డుకుంటేనే కానీ యువత బతుకులు బాగుపడవన్న లక్షంతో "ఫోర్స్" అనే సంస్థ ద్వారా ఉద్యమం చేపట్టారు. అక్రమంగా డ్రగ్స్ విక్రయిస్తున్న దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసి, వాటిని ఫేస్‌బుక్‌లో ప్రసారం చేసేవారు. ఈ విధంగా మంగళవారం ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న సమయం లోనే ఆయన హత్య కూడా రికార్డు కావడం అత్యంత శోచనీయం. పంజాబ్‌లో ఈ సంఘటన ప్రజాగ్రహానికి దారి తీసింది. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మ్యాడ్ సంధు కూడా హత్యకు గురి కావడం వెనుక అంతర్రాష్ట్ర డ్రగ్ మాఫియా హస్తం ఉందని తెలుస్తోంది. ఈ రెండు సంఘటనల్లో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పాత్ర కనిపిస్తోంది. ఒకవైపు స్థానికంగా మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుండగా, మరోవైపు మాఫియా సిండికేట్లు నిర్భయంగా తమ జూలు విదిల్చి హత్యలకు పాల్పడుతున్నాయి. దీంతో ప్రజల భద్రత ప్రమాదంలో పడుతోంది. ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో పోలీసులు కూడా పాత్ర వహించడం, కొందరు పోలీసులు హత్యలకు గురికావడం ఆందోళన



కలిగిస్తోంది. కేవలం రెండు వారాల వ్యవధి లోనే తర్న్‌తరన్, అమృత్‌సర్ జిల్లాలో ఇద్దరు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కాల్పులకు గురయ్యారు. పంజాబ్ పోలీస్ కానిస్టేబుల్ కరణ్ దీప్ సింగ్ పెద్ద మొత్తంలో హెరాయిన్‌తో పట్టుబడడం గమనార్హం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, మాదక ద్రవ్యాల మాఫియా తన కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉంది. కానీ ప్రస్తుత ఆమ్‌ఆద్మీ ప్రభుత్వంపై శాంతిభద్రతల సంరక్షణలో వైఫల్యాలు తీవ్రంగా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి.

2025లో పంజాబ్ ప్రభుత్వం "యుద్ధ్ నషియాన్ విరుద్ధ్ " అనే ప్రణాళికతో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు 68,850 మందిని అరెస్టు చేసింది. అలాగే రూ. 319 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. అయితే ఇంతటితో సమస్య తీరిపోలేదు. ముఖ్యంగా యువతలో నిరుద్యోగం తదితర సమస్యలపై నిరాశా నిస్పృహలే మాదక ద్రవ్యాల బానిసత్వానికి దారి తీస్తున్నాయి. రాష్ట్రంలో ఉద్యోగాలు దొరకవని, విదేశాలకు వెళ్లడమే ఏకైక మార్గమన్న అభిప్రాయం ఎక్కువగా ఉంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతఖర్చయినా వెనుకాడకుండా విదేశాలకు పంపించాలన్న ఆలోచనలో ఉంటున్నారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్వేలో 201718 సంవత్సరంలో 10 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు గల పంజాబ్ జనాభాలో 1.28 శాతం మంది ఓపియాయిడ్ మాదక ద్రవ్యాలపై ఆధారపడే స్థితిలో ఉన్నారని తేలింది. ఛండీగఢ్ లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ సంస్థ సరిహద్దు జిల్లా లకు చెందిన 1527 మందిపై చేసిన అధ్యయనంలో పంజాబ్‌లో మాదక ద్రవ్యాల బానిసలు 15 నుంచి 35 సంవత్సరాల మధ్యవయస్సు వారే అని బయటపడింది. అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన వారిలో దాదాపు 70 శాతం మంది మత్తుకు చిత్తవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి యువతను తప్పించడానికి పర్వీందర్ ఝోటా ఉద్యమం సాగించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతలో చైతన్యం తీసుకు రావడమే కాకుండా, పలు గ్రామ పంచాయితీలతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేయించారు. ఇవన్నీ డ్రగ్స్ మాఫియాకు అడ్డంకి కలిగించే చర్యలే. ఈ మాదక ద్రవ్యాల సమస్య అనేది కేవలం ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది అక్రమ ఆర్థిక వ్యవస్థ, గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్, సరిహద్దుల మీదుగా స్మగ్లింగ్, ఇవన్నీ టార్గెట్ చేసుకుని సాగించే హత్యలు, ప్రజల భద్రతలో లోపాలు వంటి అనేక తీవ్ర సమస్యలతో ముడిపడి ఉన్న తీవ్ర సామాజిక, చట్టపరమైన సమస్య. దశాబ్దాలుగా అనేక హింసాత్మక సంఘటనలను చూసిన పంజాబ్ మళ్లీ "చిట్టా వే" రోజుల నాటి పరిస్థితులకు వెళ్లకూడదని ప్రజలు ఆశిస్తున్నారు. ఆ రోజుల్లో హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు యువతకు సాధారణ అలవాటుగా మారాయి. రానున్న ఎన్నికలు భగవంత్‌మాన్ ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లను తీసుకు రానుంది. అందుకనే ఆమ్ ఆద్మీ ప్రభుత్వం మాదక ద్రవ్యాలను అరికట్టడానికి రెండు విధాల ప్రణాళికలను రూపొందించింది. ఈ ప్రణాళిక ఎంతవరకు ఆచరణ లోకి వస్తుందో చెప్పలేం. పర్వీందర్ లాంటి సామాజిక ఉద్యమ నేతలు సాహసించి ప్రజాచైతన్యం రగిలిస్తేనే మాఫియా మహమ్మారిని అడ్డుకోగలుగుతారు. దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించవలసి ఉంది.

# జంతర్ మంతర్ నోట్స్

ఢిల్లీ పత్రికలు రాసిన దాని ప్రకారం, జంతర్ మంతర్ గత 33 సంవత్సరాలుగా ఈ దేశ పౌరులకు నిరసన వేదికగా కొనసాగుతూ వస్తున్నది. దేశవ్యాప్తంగా అనేక వర్గాలకు, అనేక ప్రాంతాలకు చెందిన వారు తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు అక్కడ శాంతియుతంగా నిరసనలను వేర్వేరు రూపాలలో జరుపుకుంటూ వస్తున్నారు. వారి వల్ల ప్రభుత్వానికి గాని, ప్రభుత్వం నుంచి వారికి గాని ఎన్నడూ సమస్యలు తలెత్తలేదు. ఏ కారణం వల్లనైనా నిరసనకారులను అక్కడినుంచి తొలగించవలసి వస్తే అటువంటి చర్యలు కూడా జరిగియి. అపుడు వారు అరెస్టయి తొలగిపోయారే తప్ప హింసాకాండలు చేయలేదు. ఈ 33 సంవత్సరాలలో కేంద్రంలో, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిపాలించిన వాటిలో బిజెపి కూడా ఉంది. ఆందోళనలు వారూ జరిపారు. కాని ఎవరూ చేయని పనిని ఈనెల 11న ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం చేసింది. ఆయన ప్రభుత్వంలో హోంమంత్రి అయిన అమిత్ షా అధికార పరిధిలో పనిచేసే ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా నిషేధించారు. లోగడ ఇండియా గేట్ వద్ద జరుగుతుండిన నిరసనలకు బదులు జంతర్ మంతర్‌ను నిర్దేశిత ప్రదేశం (డిజిగ్నేటెడ్ సైట్)గా ప్రకటించింది అప్పటి అధికారులే. ఇపుడు, తమ చర్యలపట్ల ప్రజల శాంతియుత నిరసనలను సహించలేని ప్రభుత్వం, అవి అట్లానే జరుగుతుంటే తమ అధికారానికే ముప్పు రావచ్చునన్న భయంతో, జంతర్ మంతర్‌ను మూసివేసింది. ఆ చర్యను నిరసనకారుల పక్షాన లాయర్లు సుప్రీంకోర్టులో సవాలు చేయటంతో, జంతర్ మంతర్‌కు ప్రత్యామ్నాయాన్ని అయినా చూపాలని న్యాయమూర్తులు అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాలను ధిక్కరించలేరు గనుక పోలీస్ అధికారులు మూడు ఇతర ప్రదేశాలనైతే ప్రకటించారు. కాని, నిరసనలు జరగకుండా చూడాలన్న చాతుర్యం అక్కడే కనిపించింది. ఆ కొత్తవి ఏవి? ఒకటి, జంతర్ మంతర్ నుంచి సుమారు 4 కిలోమీటర్ల దూరానగల రాం లీలా మైదానం. రెండు, 12 కి.మీల దూరమున్న సిబిడి గ్రౌండ్. మూడు, 18 కి.మీ ల దూరపు బురారీ మైదానం. ఈ మూడు ప్రత్యామ్నాయాల వివరాలను గమనిస్తే, అవేవీ నిరసనలకు వీలైనవి కావని, కనీసం తేలికైనవి కావని అర్థమవుతుంది. అనగా, అసలు నిరసలనకు అవకాశం ఇవ్వకపోవటం మోడీ ప్రభుత్వపు ఉద్దేశమని స్పష్టమవుతుంది. ఆ ప్రత్యామ్నాయాల చిక్కులను లాయర్లు సుప్రీం కోర్టు దృష్టికి తెస్తూ, జంతర్ మంతర్‌ను పునరుద్ధరించాలని పిటిషన్ వేశారు. దానిపై ఏమి జరిగేదీ తెలియదు. ఈలోగా కాక్రోచ్ జనతా పార్టీ నాయకత్వమైతే ధిక్కారాన్ని ప్రకటించింది. జంతర్ మంతర్ ఎవరి సొత్తూ కాదన్నది. నిషేధాన్ని ఉల్లంఘిస్తూ అక్కడ యువతీ యువకులు చెదురుమదురు నిరసనలు జరుపుతుండగా పోలీసులు వారిని ప్రతి రోజు నిర్బంధించి కొడుతున్నారు. 13వ



తేదీన అశుతోశ్ రాంకా, సౌరవ్ దాస్‌లను అరెస్ట్ చేసి 5రోజుల జుడీషియల్ కస్టడీకి పంపారు. నిరసనకారులను అన్ని రోజులపాటు కస్టడీకి పంపటం ప్రస్తుత ఆందోళనలు మొదలైన తర్వాత ఇది తొలిసారి. పూర్తి శాంతి యుతంగా నిరసన చేస్తున్న వారిపై, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారనే నేరారోపణ చేశారు. మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును కొద్దినెలలుగా గమనిస్తున్న వారికి అది ఆశ్చర్యాన్ని కలిగించలేదుఇపుడు, అధికారులు ప్రకటించిన ప్రత్యామ్నాయ వేదికలను చూద్దాము. నిరసన కార్యక్రమాలు జంతర్ మంతర్ సహా ఎక్కడ చేపట్టాలన్నా పోలీసుల అనుమతి అవసరం. కాని జంతర్ మంతర్ వేదిక ఉచితం కాగా, తక్కిన వాటిలో రోజుకు వేలాది రూపాయల ఫీజు చెల్లించాలన్నది మొదటి తేడా. రాం లీలా కాకుండా మిగిలిన రెండు చాలా దూరం కావటం రెండవది. జంతర్ మంతర్ నిరసనలకు ప్రత్యేకించినది కాగా, మిగతా మూడింటిలో పెళ్లిళ్లు, ఉత్సవాల వంటి రకరకాలు కార్యక్రమాలు జరుగుతుంటాయి. వాటన్నింటి మధ్య ఆ మైదానాలను చాలా ముందే బుక్ చేసుకోవలసి ఉంటుందన్నది మూడవది. జంతర్ మంతర్ వలె గాక అక్కడ చాలా పరిమిత కాలానికే బుకింగ్ చేస్తారన్నది నాల్గవది. నిరసనకారులకు ఆహారం, కాలకృత్యాలు, కనీసం కొద్ది పాటి షెల్టర్ వంటివి అక్కడ ఉండవన్నది అయిదవది. జంతర్ మంతర్, రాం లీలాలను మినహాయిస్తే తక్కిన రెండిండికి రాకపోకలు స్వంత వాహనాలు ఉన్నవారికి తప్పితే కష్టమైన పనికావటం ఆరవది. కాక్రోచ్ ఉద్యమంలో యువతులు, వృద్ధులు, పౌరులు మనం లోగడ ఎప్పుడూ చూడని స్థాయిలో పాల్గొంటున్నారు. తరచు కోర్టులనుంచి లాయర్లు వెళు తున్నారు. ఇపుడిక వీరికి కష్టమవుతుందన్నది ఏడవది. ఇటువంటి కష్టతరమైన ప్రత్యామ్నాయాలను చూపటంలోని పరమోద్దేశం ఏమై ఉంటుందో ఎవరైనా ఊహించగలరు. ఒక్క మాటలో చెప్పాలంటే, ట్రాక్టర్లలో టెంట్లు, ఆహారంతో వెళ్లే రైతుల వంటి తరగతులను మినహాయించి (వారు కూడా రోజుకు వేల రూపాయల ఫీజులు కట్టడం జరిగేది కాదు), యువతరం నిరసనలన్నవి ఇక జరగకుండా చూడటమన్నది అర్థమవుతున్నదే. మోడీ ప్రభుత్వం నిరసనలంటే అంతగా భయపడుతూ భయపడుతూ, ఇంతటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నదన్న మాట. ఒకపుడు 1975 ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీవ్రమైన ఉద్యమం సాగించిన పార్టీ, ఇప్పుడు అదే ఎమర్జెన్సీని అందరికీ గుర్తుచేస్తే స్థితికి చేరి, తన అధికార పరిరక్షణ కోసం భయకంపితమై వ్యవహరిస్తున్నది. అటు వంటి భయకంపిత స్థితిని బట్టే అధికార పక్షం ఎంతగా బలహీనపడుతున్నదో గ్రహించవచ్చు. సిజెపి నేత అభిజిత్ దీప్కే పదేపదే వ్యాఖ్యానిస్తున్నట్లు మోడీ ఒక "పిరికి నియంత" గా మారారు. పలువురు పరిశోధకులు ఎత్తి చూపుతున్నమాట, నియంతలలో అనేకులు పిరికివారనే. జంతర్ మంతర్ ప్రజాస్వామ్యానికి గల పలు చిహ్నాలలో ఒకటిగా దశాబ్దాలుగా కొనసాగుతున్నా, మనం ప్రస్తుతం చూస్తున్నటు వంటి స్థితి ఎన్నడూ లేదు. గతంలో జరిగిన నిరసనలన్నీ నిర్దిష్ట మైన వర్గాల నిర్దిష్ట ఫిర్యాదులపై చోటుచేసుకున్నవి. ఇటీవలి కాలపు నీట్ నిరసనలు కూడా అదే వర్గీకరణలోకి వస్తుంది గాని, 'సర్' విషయం అటువంటిది కాదు. 'సర్' ప్రక్రియను అధికార పక్షం తన అధికారపు మనుడగతో ముడిపెట్టి చూసుకున్నది. మరొక వైపు ప్రజలు, సిజెపి వంటి యువజన సంస్థలు, ప్రతి పక్షాలు ఈ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడతో ముడిబెట్టి చూస్తున్నారు. ఆ విధంగా ఇది ఒక మౌలిక సంఘర్షణ అవుతున్నది. అధికార పక్షపు మౌలికతలో రెండు అంశాలున్నాయి. ఒకటి, యథాతథంగా వారి రాజకీయాధికార పరిరక్షణ. రెండవది అంతకన్న ముఖ్యమైనది. అది, బిజెపి ఒక భాగంగా గల సంఘ్ పరివార్ దీర్ఘకాలిక లక్షమైన హిందూ రాజ్యస్థాపన ప్రణాళికకు ప్రస్తుత పరిణామాలు భంగం కలిగించగలవేమోనన్న సందేహాలు.

# శ్రీశైలంలో శరన్నవరాత్రి వేడుకలు అమ్మవారి దివ్య స్వరూపాల విశిష్టత ఇదే!





: దేశవ్యాప్తంగా దేవి నవరాత్రుల సంబరాలు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో శరన్నవరాత్రి వేడుకలు అంబరాన్నంటుకున్నాయి. దుర్గాదేవి నవరాత్రుల్లో రెండో రోజు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. భ్రమరాంబిక బ్రహ్మచారిణిగా అనుగ్రహించనున్నారు. ఈ రెండు దివ్య స్వరూపాల పురాణ ప్రాశస్త్యం, పూజా సంప్రదాయాలు, పఠించాల్సిన శ్లోకాల గురించి తెలుసుకుందాం.

### బెజవాడలో అలా! శ్రీశైలంలో ఇలా!

శక్తి ఆరాధనకు ప్రధానమైన ఆశ్వయుజ మాసంలో శుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకు శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. నవరాత్రులలో రెండో రోజు ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనుండగా, ప్రముఖ శక్తి పీఠం శ్రీశైలంలో భ్రమరాంబిక బ్రహ్మచారిణిగా అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా గాయత్రీదేవి అలంకారం విశిష్టత, బ్రహ్మచారిణి స్వరూపం విశిష్టత గురించి తెలుసుకుందాం.

### గాయత్రీదేవి అలంకారం విశిష్టత

శరన్నవరాత్రుల్లో రెండో రోజు అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో పూజిస్తారు. ఈ అలం వెనుక ఉన్న విశిష్టత ఏమిటో చూద్దాం.

### సకల మంత్రాలకు మూలం

వేదమాత గాయత్రీ దేవి సకల వేద స్వరూపిణి! అన్ని మంత్రాలకు మూలశక్తి. ఈ రూపంలో అమ్మను ఆరాధిస్తే అనంతమైన మంత్ర శక్తి, బ్రహ్మజ్ఞానం సిద్ధిస్తాయని విశ్వాసం.

### పంచముఖ దర్శనం

సకల మంత్రాలకు మూలమైన శక్తిగా, వేదమాతగా అలరారుతున్న శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిస్తూ భక్తులను అనుగ్రహిస్తుంది. సకల దేవత మంత్రాలకు గాయత్రీ మంత్రంతో అనుబంధం ఉంటుంది. అందుకే సమస్త దేవతా మంత్రాలకు చివర గాయత్రీ చేర్చి, రుద్ర గాయత్రీ, విష్ణు గాయత్రీ, లక్ష్మీ గాయత్రీ, వినాయక గఅని గాయత్రీ మంత్రంతో కలిపి చెప్తారు.

### జ్ఞానం, ఐశ్వర్యప్రాప్తి

సకల దేవతలు నివేదించే పదార్థాలన్నీ గాయత్రీ మంత్రంతో సంప్రోక్షించిన తర్వాతే దేవతలకు నివేదిస్తారు. జ్ఞాన ప్రదాయిని అయిన గాయత్రీ మాతను పూజిస్తే జ్ఞానం, ఐశ్వర్యం లభిస్తాయి.

### ఏ రంగు వస్త్రం? ఏ పూలు? ఏ నైవేద్యం

ఈ రోజు అమ్మవారిని నారింజ రంగు వస్త్రంతో అలంకరించాలి. కనకాంబరాలతో అమ్మను పూజించాలి. వేదమాత శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రసాదంగా కొబ్బరి అన్నం నివేదించాలి. ఈ శ్లోకం పఠించాలి"ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః" అని ఆ తల్లిని ప్రార్థిస్తే సమస్త కోరికలు ఈడేరుతాయి. దర్శన ఫలంశరన్నవరాత్రులలో రెండో రోజు జగన్మాతను వేదమాత శ్రీ గాయత్రీదేవి అలంకారంలో దర్శించుకుని గాయత్రీ మంత్రం జపించడం వలన మనసు ప్రశాంతంగా మారి సకల పాపాలు నశిస్తాయని విశ్వాసం.

### బ్రహ్మచారిణిగా భ్రమరాంబిక

ప్రముఖ శక్తి పీఠం శ్రీశైలంలో కూడా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నవరాత్రులలో రెండో రోజు భ్రమరాంబిక బ్రహ్మచారిణిగా దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మచారిణి స్వరూపం విశిష్టత తెలుసుకుందాం.బ్రహ్మచారిణి అంటే?"బ్రహ్మ" అంటే తపస్సు, "చారిణి" అంటే ఆచరించేది అని అర్థం. అందుకే ఈమెను 'తపశ్చారిణి' లేదా 'అపర్ణ' అని కూడా పిలుస్తారు.శాంత స్వరూపంబ్రహ్మచారిణీ దేవి స్వరూపం అత్యంత శాంతమైనది, జ్యోతిర్మయమైనది మరియు మంగళకరమైనది. అందుకు చిహ్నంగా ఈ తల్లి తెల్లని శుభ్రమైన కాంతులీనే శ్వేత ధవళ వస్త్రాలను ధరించి ఉంటుంది. ఈ తల్లికి ప్రత్యేకమైన వాహనం ఉండదు.బ్రహ్మచారిణి స్వరూప పురాణ గాథబ్రహ్మచారిణి స్వరూపంలో దర్శనమిచ్చే ఈ జగన్మాత పూర్వజన్మలో హిమవంతుని కుమార్తె అయిన పార్వతీ దేవి. పరమశివుడిని భర్తగా పొందాలని నారద మహర్షి ఉపదేశంతో ఆమె ఘోరమైన తపస్సును ప్రారంభించింది.

### కఠోర తపస్సు

ఈ తల్లి వెయ్యి సంవత్సరాలు కేవలం పండ్లు, పూలు మాత్రమే ఆహారంగా తీసుకుంది. ఆ తర్వాత కొన్ని వందల సంవత్సరాలు ఆకులు మాత్రమే తిని, చివరికి ఆహారపానీయాలు పూర్తిగా మానివేసి శివుని కోసం వేల సంవత్సరాల పాటు కఠిన దీక్ష చేసింది. అందుకే ఈ తల్లికి అపర్ణ అని పేరు వచ్చింది. ఆమె నిశ్చల భక్తికి, తపస్సుకు ప్రసన్నుడైన ఎఆమెను అర్ధాంగిగా స్వీకరించాడు.

# కజిన్స్ మధ్య "అనుబంధం" పెరగాలా? - ఈ టిప్స్ యూజ్ అవుతాయని సలహా



ఉమ్మడి కుటుంబాల్లో ఉండే ప్రేమలు, ఆప్యాయతలు, పలకరింపులు వేరే లెవల్?. విడిగా ఉండే కుటుంబాలలో ఇవి కనిపించవు. ఇక జాయింట్? ఫ్యామిలీలలో కజిన్స్? మధ్య ఉండే అనుబంధం మరింత ప్రత్యేకం. పెద్దమ్మ-పెదనాన్న, పిన్ని-బాబాయిల పిల్లలతో కలిసి ఆడుకోవడం, ఒకరినొకరు సరదాగా ఆటపట్టించుకోవడం వంటి మూమెంట్స్? ఎప్పటికీ మదిలో అలా నిలిచిపోతాయి. కానీ ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్న ఈ కాలంలో కజిన్స్? మధ్య ప్రేమలు కూడా దూరమవుతున్నాయి. పెళ్లిళ్లు, కెరీర్ దృష్ట్యా ఊళ్లు, రాష్ట్రాలే కాదు.. దేశాలు కూడా దాటేస్తున్నారు. అయితే దీన్ని ఇలానే నిర్లక్ష్యం చేయకుండా.. కజిన్స్‌తో అనుబంధాన్ని పెంచుకునే మార్గాల్ని అన్వేషించాలంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అప్పుడే ఎంత దూరంగా ఉన్నా.. దగ్గరగా ఉన్న భావన కలగడంతో పాటు.. ఒకరినొకరు మిస్సవకుండా జాగ్రత్తపడవచ్చని సలహా ఇస్తున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

ఒక టైం ఉండాలి: ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్? ఫోన్? ఉండటం కామన్? అయ్యింది. అయితే కజిన్స్? మధ్య బాండింగ్?ను పెంచుకోవడానికి ఫోన్స్? సూపర్? ఆప్షన్? అంటున్నారు. ఎందుకంటే ప్రేమగా ఓ నాలుగు మాటలు మాట్లాడుకోవడం, వీడియో కాల్స్‌లో ఒకరినొకరు చూసుకోవడం వంటి పనుల వల్ల ఎంత దూరంగా ఉన్నా దగ్గరగానే ఉన్న భావన కలుగుతుందంటున్నారు. ఈ క్రమంలోనే అందరికీ కుదిరేలా ఒక టైం సెట్? చేసుకోమంటున్నారు. ఇక ఒక్కొక్కరికీ వేర్వేరుగా కాకుండా.. గ్రూప్ కాల్ చేస్తే.. అందరూ ఒకే చోట ఉన్న భావన కలుగుతుందని వివరిస్తున్నారు. ఇక వాట్సప్ గ్రూప్‌లో ఒకరిపై ఒకరు చేసే టీజింగ్, వేసే సెటైర్లు..అవన్నీ సరే సరి. నిజానికి ఇలాంటి విషయాలు చాలా చిన్నగా అనిపించవచ్చు.. కానీ కజిన్స్‌తో మనకున్న అనుబంధాన్ని శాశ్వతం చేస్తాయని, ఎన్నో మధుర జ్ఞాపకాలను అందిస్తాయని చెబుతున్నారు.

గెట్-టు-గెదర్: పెళ్లిళ్లు, ఫంక్షన్లు.. వంటి స్పెషల్? అకేషన్స్? అప్పుడు అందరూ ఒక్క చోట చేరితే ఆ సందడే వేరుగా ఉంటుంది. ఇక ఒకే ఊర్లో ఉండే వారైతే.. పండగలప్పుడు కలిసి గోల గోల చేస్తుంటారు. అయితే ఎప్పుడూ ఇలానే కాకుండా కేవలం కజిన్స్ మాత్రమే గెట్-టు-గెదర్ పార్టీ ఏర్పాటు చేసుకునేలా ప్లాన్ చేసుకోమంటున్నారు. ఈ క్రమంలోనే అందరికీ సూట్? అయ్యేలా ఒక ప్లేస్?ను సెలెక్ట్? చేసుకుని, గేమ్స్?, యాక్టివిటీలు, టీజింగ్‌లు, ఆట పట్టించుకోవడాలు వంటి పనులతో చిన్నప్పుడు ఎంత సరదాగా ఉండేవాళ్లో.. ఈ పార్టీనీ అంతే సరదాగా ఎంజాయ్ చేయమంటున్నారు. ఇవన్నీ పాత జ్ఞాపకాల్ని మరోసారి మీ ముందుకు తీసుకొస్తాయని, బాండ్?ను రెట్టింపు చేస్తాయని చెబుతున్నారు. మరోసారి కలుసుకునే వరకు ఈ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కజిన్స్‌తో దగ్గరగా ఉన్న అనుభూతిని పొందచ్చని చెబుతున్నారు

కష్టాల్లోనూ తోడుగా: సుఖాల్లో అందరూ తోడుంటారు.. కానీ కష్టాలొచ్చేసరికి చాలా మంది వ్యక్తిత్వాలు బయటపడతాయి. అయితే సుఖాల్లో ఎలా ఉన్నా, కష్టాల్లో తోడు ఉన్నప్పుడే బాండ్? స్ట్రాంగ్? అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కజిన్స్‌తో బంధం పెంచుకోవడానికి ఇదీ ఓ మార్గమే అని సూచిస్తున్నారు. వారితో ఎప్పుడూ టచ్‌లోనే ఉండడం వల్ల ఇద్దరి మధ్య అనుబంధం పెరుగుతుందని.. ఎలాంటి సమస్యలు వచ్చినా నిస్సంకోచంగా ఒకరితో ఒకరు పంచుకోగలుగుతారంటున్నారు. అలాగే సహాయసహకారాలు అందించుకోగలుగుతారని వివరిస్తున్నారు. ఒకవేళ వారు మీతో నేరుగా చెప్పలేకపోయినా.. మూడో వ్యక్తి ద్వారా వారి సమస్యలు తెలిస్తే వెంటనే స్పందించి వారికి సహాయపడడం, కష్టాల్లో నుంచి గట్టెక్కేలా సలహాలు ఇవ్వడం వంటివి చేయమంటున్నారు. ఇలా ఒకరికొకరు దగ్గరగా ఉన్నప్పుడే.. ఎంత దూరంగా ఉన్నా ఇద్దరి మధ్య అనుబంధం శాశ్వతమవుతుందని సలహా ఇస్తున్నారు.అలాగే ఆయా ప్రత్యేక సందర్భాల్లో ఎంత బిజీగా ఉన్నా.. రిమైండర్ పెట్టుకొని విష్ చేయడం, గిఫ్ట్?లు ఇచ్చి సర్‌ప్రైజ్ చేయడం, వీలుంటే అందరూ కలిసి బయటికి వెళ్లడం, పార్టీ చేసుకోవడం.. ఇలాంటి యాక్టివిటీస్? అన్ని కజిన్స్ మధ్య అనుబంధాన్ని పెంచేవే అంటున్నారు రిలేషన్?షిప్? నిపుణులు.

# జంటల మధ్య అనుబంధాన్ని శాశ్వతం చేసే "స్లో డేటింగ్?" - ఎలా వర్క్? అవుతుందో తెలుసా?



పెళ్లి అంటే నూరేళ్ల పంట. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయి. చాలా కాపురాలు మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతున్నాయి. ప్రేమ పెళ్లి లేదా పెద్దలు కుదర్చిన పెళ్లి ఏదైనా సరే కలిసి ఉండలేక విడాకులు తీసుకుంటున్నారు. అయితే విడాకులు తీసుకోవడానికి ఎన్ని కారణాలు ఉన్నా.. తొందరపాటు నిర్ణయాలు కూడా ఈ కాలపు జంటల్లో డివోర్స్?కు ఓ కారణమే అంటున్నారు రిలేషన్?షిప్? నిపుణులు. అందుకే ప్రేమైనా, పెద్దలు కుదిర్చిన సంబంధమైనా లైఫ్? పార్టనర్?ను నెమ్మదిగా, పూర్తిగా అర్థం చేసుకోవడమే మంచిదని వివరిస్తున్నారు. ఈ క్రమంలోనే "స్లో డేటింగ్"గా పిలిచే రిలేషన్‌షిప్ ట్రెండ్ జంటల మధ్య అనుబంధాన్ని శాశ్వతం చేసేందుకు తోడ్పడుతుందంటున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

ప్రవర్తన ఎలా ఉంది?: ప్రేమలో పడిన కొత్తలో భాగస్వామిని ఇంప్రెస్ చేయాలని వాళ్లతో ప్రేమగా మాట్లాడటం, బయటికి తీసుకెళ్లడం, గిఫ్ట్?లు ఇవ్వడం వంటివి చేస్తుంటారు. కానీ రోజులు గడిచే కొద్దీ ఇవన్నీ మారిపోతుంటాయి. ముఖ్యంగా కొంతమంది ప్రవర్తనలో కూడా మార్పులొస్తుంటాయి. దీంతో మీరంటే ఇష్టం లేనట్లుగా, లెక్కలేనట్లుగా ప్రవర్తిస్తుంటారు. ఇష్టపడిన వ్యక్తి ఇలా ప్రవర్తిస్తే మనసు బాధపడుతుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే "స్లో డేటింగ్" మంచి ఆప్షన్? అని చెబుతున్నారు నిపుణులు. అంటే తొలి చూపులోనే అవతలి వ్యక్తి నచ్చినా.. తమ ఫీలింగ్స్‌ని బయటపెట్టకుండా.. వాళ్లు ఎలాంటి వారు? వాళ్ల స్వభావం లేదా ప్రవర్తన ఎలా ఉంటుంది? అనే విషయాలను ముందుగానే తెలుసుకునే ప్రయత్నం చేయాలని చెప్పడమే దీని అర్థం అని చెబుతున్నారు. అయితే ఇందుకు కనీసం మూడు నెలల పైనే సమయం పడుతుందని వివరిస్తున్నారు. ఈ సమయంలో తరచూ కలుసుకుంటూ వాళ్ల అభిప్రాయాలు, ఇష్టాఇష్టాలు తెలుసుకోవడం, మీ గురించి ఏమీ దాచకుండా పాజిటివ్స్?, నెగిటివ్స్? పంచుకోవడం, ఈ సమయంలో వాళ్ల స్పందన ఎలా ఉంటుందో గ్రహించడం వంటివన్నీ చేయాలంటున్నారు. ఈ విషయాలు అన్నీ తెలిస్తే గానీ అవతలి వ్యక్తి మన లైఫ్? పార్టనర్?గా సరిపోతాడా? లేదా? అనేది అర్థం అవుతుందని.. తద్వారా ప్రేమ, పెళ్లి విషయాల్లో చక్కటి నిర్ణయం తీసుకోగలుగుతామని చెబుతున్నారు.

నమ్మకం కుదిరాకే..!: వివాహ బంధం మాత్రమే కాదు ఏ రిలేషన్? అయినా స్ట్రాంగ్?గా ఉండాలంటే ఒకరిపై ఒకరికి నమ్మకం కలగడం ముఖ్యం. అయితే ఇది అంత త్వరగా పూర్తయ్యే పని కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం, ఒకరి గురించి మరొకరు లోతుగా తెలుసుకోవడం వంటి జరిగినప్పుడే అవతలి వారిని 'నమ్మవచ్చా? నమ్మకూడదా?' అనే విషయం అర్థమవుతుందని వివరిస్తున్నారు. ఎందుకంటే లైఫ్? పార్టనర్? అంటే.. ఎన్నో విషయాల్లో వారి గురించి స్పష్టత రావాల్సి ఉంటుందని వివరిస్తున్నారు. అంటే 'ఒకరినొకరు అర్థం చేసుకోగలుగుతున్నామా?', 'అవతలి వారిలో ఆధిపత్యం చెలాయించే గుణాలున్నాయా?', 'గౌరవం ఇచ్చి పుచ్చుకోగలుగుతున్నామా?', 'అవసరమైతే

# మూడేళ్లకోసారి మాత్రమే జరిగే శ్రీవారి పుష్పక విమాన సేవ- తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల విశేషాలివే!



తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే ప్రత్యేకమైన వాహన సేవల్లో పుష్పక విమానం సేవ కూడా ఒకటి. మూడేళ్లకోసారి అధిక మాసం ఏర్పడిన సందర్భాల్లో నిర్వహించే అధికమాసం నవరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రమే జరిగే అరుదైన సేవ పుష్పక విమాన సేవ!

### ఉత్సవాల దేవుడు

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమల కొండ భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. శ్రీవారికి నిత్యోత్సవ, వారోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాల పేరిట ఎప్పుడు ఉత్సవాలు జరుగుతూనే ఉంటాయి. నిత్యకల్యాణం, పచ్చతోరణంగా భాసిల్లే తిరుమల శ్రీనివాసునికి జరిగే అన్ని ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాలు ప్రత్యేకమైనవి. సాక్షాత్తు బ్రహ్మదేవుడు ప్రారంభించిన ఉత్సవాలు కాబట్టి ఈ ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలని పేరు వచ్చాయి.

### శ్రీవారి పుష్పక విమాన సేవ!

సాధారణంగా ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి విజయదశమి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధిక మాసం ఏర్పడిన సందర్భంగా భాద్రపద మాసంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇలా అధిక మాసం వచ్చిన సంవత్సరంలో రెండోసారి ఆశ్వయుజ మాసంలో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీవారికి అరుదైన పుష్పక విమాన సేవను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఈ సేవ ఎప్పుడు జరగనుంది? పుష్పక విమాన సేవ విశిష్టత ఏమిటి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### శ్రీవారి పుష్పక విమానసేవ ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఆశ్వయుజ శుద్ధ సప్తమి, అక్టోబర్ 17, శనివారం రోజు ఉదయం అధిక మాసం నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారి పుష్పక విమాన సేవ నిర్వహించనున్నారు.

### పుష్పక విమానం తయారీ ఇలా!

శ్రీవారి పుష్పక విమాన సేవలో వినియోగించే పుష్పక విమానం తయారీ ఆద్యంతం అద్భుతంగా ఉంటుంది. ఈ ప్రత్యేకమైన విమానం కొబ్బరి చెట్ల ఆకులతో తయారు చేస్తారు. ఈ విమానం15 అడుగుల ఎత్తు, 14 అడుగుల వెడల్పు 750 కేజిల బరువు ఉంటుంది. ఈ పుష్పక విమానం తయారీలో 150 కేజిల మల్లెలు, కనకాంబరం, మొల్లలు, వృక్షి, చామంతి, లిల్లి, తామరపూలు, రోజా పూలు తదితర 9 రకాల సాంప్రదాయ పుష్పాలను వినియోగిస్తారు.

### మూడు దశల్లో అలరించే పుష్పక విమానం

ఇలా తయారైన ఈ పుష్పక విమానాన్ని మూడు దశల?లో ఏర్పాటు చేస్తారు. విమానంకు ఇరువైపులా శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుడళ్వార్ నమస్కరిస్తున్నట్లుగా, మొదటి దశలో అష్టలక్ష్ములు, రెండో దశలో ఏనుగులు, చిలకలు, మూడో దశలో నాగ పడగల ప్రతిమలతో అత్యద్భుతంగా రూపొందిస్తారు.

### పుష్పక విమాన సేవ ఉద్దేశం:

బ్రహ్మోత్సవాల్లో ఐదు రోజుల పాటు వరుస వాహన సేవలు, అభిషేకాలు, పూజల్లో పాల్గొని అలసిపోయే స్వామి, అమ్మవార్లకు సేద తీర్చడానికి, విశ్రాంతినివ్వడానికి ఈ పుష్పక విమాన సేవను నిర్వహిస్తారని ప్రతీతి.

### పుష్పక విమానంలో గోవర్ధన కృష్ణుడు

రూపంలో శ్రీ మలయప్ప స్వామి!

అత్యంత అరుదైన ఈ పుష్పక విమాన సేవలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారు ప్రత్యేకంగా గోవర్ధన కృష్ణుడు రూపంలో కానీ, కోలాట కృష్ణుడి రూపంలో కానీ తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.

### పుష్పక విమానం తయారైంది ఇక్కడే!

తమిళనాడు రాష్ట్రంలోని సేలంలో ఈ పుష్పక విమానం తయారవుతుందని టీటీడీ అధికారులు తెలియజేశారు. అలాగే టిటిడి వన్యసంరక్షణ విభాగంకు చెందిన వారి సహకారంతో దాదాపు వారం రోజుల పాటు శ్రమించి ఈ అద్భుతమైన విమానంను సిద్ధం చేస్తారని అధికారిక సమాచారం.

### పుష్పక విమాన సేవ దర్శన ఫలం

అశేష భక్త జన గోవింద నామస్మరణల మధ్య మంగళ వాయిద్యాలు, వేద పండితుల గోష్ఠి, జానపద కళా బృందాల సంగీత, గాన కచేరీలు కనువిందు చేయగా ఆద్యంతం వేడుకగా కొనసాగే ఈ పుష్పక విమాన సేవ ఉత్సవాన్ని తిలకించిన వారికి అనేక శుభ ఫలితాలు లభిస్తాయని శాస్త్రం చెబుతోంది. అవేంటో చూద్దాం.

### సకల సంపదలు, ఐశ్వర్య ప్రాప్తి

పుష్పక విమానానికి అసలైన అధిపతి సంపదలకు అధిపతియైన కుబేరుడు. బ్రహ్మోత్సవాల్లో పుష్పక విమాన వాహనంపై ఉన్న శ్రీనివాసుడిని దర్శించుకోవడం వల్ల భక్తులకు దరిద్రం తొలగిపోయి, అష్టైశ్వర్యాలు, సకల సంపదలు కలుగుతాయని విశ్వాసం.

### గ్రహ దోష నివారణ, మనఃశాంతి

తులసి, మల్లెలు, గులాబీలు, పారిజాతాలు వంటి వివిధ రకాల సుగంధ పుష్పాలతో అలంకరించిన ఈ వాహనాన్ని దర్శించడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళనలు తొలగిపోయి మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. అలాగే జాతకంలోని గ్రహ దోషాలు తొలగిపోతాయని శాస్త్ర వచనం.

### మోక్ష ప్రాప్తి ఆ జన్మరాహిత్యం

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల వేళ దేవలోక వాహనమైన పుష్పక విమానంపై విహరించే అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడిని కళ్లారా వీక్షిస్తే, జన్మ జన్మల పాపాలు నశించి, అంతిమంగా మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం.

### ఆరోగ్య సిద్ధి

సువాసనలు వెదజల్లే పవిత్ర పుష్పాలతో కూడిన స్వామి వారి దివ్య మంగళ స్వరూపాన్ని చూడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని, ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని బ్రహ్మాండ పురాణంలో వివరించి ఉంది. మనం కూడా పుష్పక విమానంపై ఊరేగే శ్రీనివాసుని దర్శించి సకల శుభాలు పొందుదాం.

ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు

# 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు, అక్టోబర్, 17 :** ఏలూరు జిల్లాలో ఏలూరు నగరపాలక సంస్థ, నూజివీడు, జంగారెడ్డిగూడెం పురపాలక సంఘాల ఎన్నికలకు సంబంధించి ఈనెల 18వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి చెప్పారు. 19వ తేదీన నామినేషన్లు పరిశీలించడం జరుగుతుందని, 21వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని , అదే రోజు సాయంత్రం తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 28వ తేదీన వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 30వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం, అదేరోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో భద్రతకు అదనపు భద్రతా సిబ్బందిని నియమించడం జరిగిందని కలెక్టర్ తెలియజేసారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి అన్ని అంశాలలో శిక్షణ అందించడం జరిగిందన్నారు.

# అందుబాటులో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.నాగలక్ష్మి



**ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 17, 2026 :** రెండో సాధారణ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లాకు సాధారణ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ .నాగలక్ష్మి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యతనిస్తూ, ఎన్నికల నియమావళి అమలుకు సంబంధించి ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాల్సిన ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే సాధారణ ఎన్నికల పరిశీలకురాలిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల పరిశీలకురాలు నాగలక్ష్మికి ఫోన్ నంబర్ 76809800032లి ద్వారా లేదా 2025 ఈ-మెయిల్ చిరునామాకు ఫిర్యాదులు, ఎన్నికలకు సంబంధించిన వివరాలను తెలియజేయవచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నౌహేరా షేక్ కేసులో 103.26 కోట్ల విలువైన తొమ్మిది ఆస్తులను ఈడీ రిజిస్టర్ చేసింది

- **అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**



నౌహేరా షేక్ మరియు హీరా గ్రూప్ కేసుకు సంబంధించి, వేలం వేయబడిన ?103.26 కోట్ల విలువైన తొమ్మిది ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ జోనల్ కార్యాలయం పూర్తి చేసింది. ఈ ఆస్తులలో బంజారా హిల్స్‌లోని కార్వీ సెంటర్ మరియు నైనా టవర్స్ కూడా ఉన్నాయి. ఈడీ ప్రకారం, సుమారు 88.23 కోట్ల ఉమ్మడి అమ్మకపు విలువకు రెండు ఆస్తులు అక్టోబర్ 16, 2026న రిజిస్టర్ కాగా, మరో ఏడు ఆస్తుల రిజిస్ట్రేషన్ అక్టోబర్ 5న పూర్తయింది. ఈ తొమ్మిది ఆస్తుల మొత్తం విలువ ?103.26 కోట్లుగా ఉంది. హీరా గ్రూప్ పెట్టుబడి మోసంలో తమ డబ్బును కోల్పోయినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిజమైన పెట్టుబడిదారులు మరియు హక్కుదారులకు వేలం ద్వారా వచ్చిన సొమ్మును తిరిగి ఇచ్చే లక్ష్యంతో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ వేలం నిర్వహించబడింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ జరిపిన దర్యాప్తులో, నిందిత సంస్థలు 36% కంటే ఎక్కువ వార్షిక రాబడి ఇస్తామని వాగ్దానం చేసి ప్రజల నుంచి ?5,978 కోట్లకు పైగా పెట్టుబడులు సేకరించి, ఆ తర్వాత తిరిగి చెల్లింపులు చేయడంలో విఫలమైనట్లు వెల్లడైంది. ఈ ఏజెన్సీ ?428.83 కోట్ల విలువైన ఆస్తులపై ఐదు తాత్కాలిక జప్తు ఉత్తర్వులను జారీ చేసి, హైదరాబాద్‌లోని ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. నౌహేరా షేక్ బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో, ఈడీ ఆమెను మే 21, 2026న అరెస్టు చేసింది. ఆమె జ్యుడీషియల్ కస్టడీలోనే ఉంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, ఆస్తుల వేలం ద్వారా వచ్చిన సొమ్మును నిజమైన బాధితులు, హక్కుదారులకు పంపిణీ చేసేందుకు సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ)కు బదిలీ చేయనున్నారు. బాధిత పెట్టుబడిదారుల సొమ్మును రాబట్టేందుకు, జప్తు చేసిన మిగిలిన ఆస్తులను కూడా వేలం వేస్తామని ఈడీ తెలిపింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# గద్వాల జిల్లాలో రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులు



**జోగులాంబ గద్వాల :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గత రెండు రోజులుగా రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులుకొనసాగుతున్నాయి. తాజాగా శనివారం గద్వాల జిల్లాలో దాడులు కొనసాగాయి. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం నిల్వలు, బియ్యం అప్పగింతల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని పలు మిల్లుల్లో ధాన్యం నిల్వలు, రికార్డులు, ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ దాడుల నేపథ్యంలో కొందరు మిల్లు యజమానులు అందుబాటులో లేకుండా పోయినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తనిఖీల్లో వెల్లడయ్యే వాస్తవాలు, ధాన్యం నిల్వల్లో తేడాలు, బాధ్యులపై తీసుకునే చర్యలపై స్పష్టత రావాల్సి ఉంది. విజిలెన్స్ తనిఖీలతో రైస్ మిల్లుల వర్గాల్లో కలకలం నెలకొంది. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపడితే సీఎంఆర్ వ్యవహారంలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఏసీబీ చిక్కిన కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్

- **అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**



మేడ్చల్-మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌పై అక్రమ ఆస్తుల కేసు నమోదుమేడ్చల్-మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, శ్రీ అర్కపల్లి ఆంజనేయులు తన సర్వీసు కాలంలో అవినీతి పద్ధతులు, అక్రమ మార్గాల ద్వారా ఆస్తులను కూడగట్టుకున్నట్లు గుర్తించిన 'సిటీ రేంజ్-1' అధికారులు ఆయనపై అక్రమ ఆస్తుల కేసును నమోదు చేశారు. ఇది 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988' (2018 సవరణ చట్టం)లోని సెక్షన్ 13 మరియు 13(2) ప్రకారం శిక్షార్హమైన నేరం కావడంతో, ఆయన నివాసం, కార్యాలయం మరియు ఆయన బంధువులు, సన్నిహితులు, బినామీలకు చెందిన మరో 4 ప్రాంతాల్లో ప్రాథమిక సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభ్యమయ్యాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి: (1) సరూర్‌నగర్‌లోని లింగోజిగూడలో పాత ఇల్లు ఉన్న రెండు ప్లాట్లు (ప్రతిదీ 150 చదరపు గజాలు) - వీటి విలువ రూ. 30,00,000/-; (2) ఎల్.బి. నగర్, మన్సూరాబాద్‌లోని 'సి.ఆర్. ఎన్‌క్లేవ్' లో 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న పాత ఇల్లు - దీని విలువ రూ. 40,00,000/-; (3) పేరురు గ్రామంలో 180 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణ దశలో ఉన్న ఇల్లు - దీని విలువ రూ. 50,00,000/-; (4) మిర్యాలగూడ సమీపంలోని హాలియాలో రెండు ఎకరాల వ్యవసాయ భూమి - దీని విలువ రూ. 80,00,000/-. అంతేకాకుండా, సదరు అధికారి మిర్యాలగూడలోని హాలియా ప్రాంతంలో మరికొన్ని వ్యవసాయ భూములను కూడా కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. పైన పేర్కొన్న ఆస్తుల మార్కెట్ విలువ, అధికారికంగా నమోదైన విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సోదాల సందర్భంగా రూ. 7,00,000/- నగదు, సుమారు రూ. 5,00,000/- విలువైన 60 తులాల బంగారు ఆభరణాలు, సుమారు రూ. 6,50,000/- విలువైన ఒక మారుతి విటారా బ్రెజ్జా కారు, మరియు రూ. 10,00,000/- విలువైన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదనపు ఆస్తులకు సంబంధించి మరిన్ని వివరాలను ధృవీకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది. గతంలో, 16.09.2026న మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న నిందితుడు అధికారిక పనిని పూర్తి చేసేందుకు రూ. 8 లక్షలు డిమాండ్ చేసి, తన కింద పనిచేసే ఎస్.ఐ.డి. జ్ఞానేందర్ రెడ్డి ద్వారా రూ. 5 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో, నిందితుడిని 17.09.2026న అరెస్టు చేసి, గౌరవనీయులైన ఏసీబీకోర్టు ముందు హాజరుపరచగా, ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్నారు. ప్రస్తుత కేసులో, శ్రీ అర్కపల్లి ఆంజనేయులును 'పి.టి. వారెంట్' ద్వారా కోర్టు ముందు హాజరుపరచనున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ. 2,28,50,000/- (రూపాయలు రెండు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల యాభై వేలు మాత్రమే)గా అంచనా వేయబడింది. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్: 1064. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ మరియు ఎక్స్/ట్విట్టర్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రధాన ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడింది.

ఫిర్యాదు చేసే బాధితుల పేర్లు మరియు వివరాలను గోప్యంగా ఉంచుతారు.

# ఈనెల 19న స్వామివారి జనవరి నెల దర్శన, వసతి కోటా విడుదల



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులకు టీటీడీ జనవరి నెల దర్శనం, గదుల కోటా తేదీల వివరాలను ప్రకటించింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లయిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవకు సంబంధించిన కోటాను ఈనెల 19న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ టికెట్లు పొందిన భక్తులు ఈనెల 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయని వివరించారు. 22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 22న ఉదయం 10 గంటలకు, వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తామని వెల్లడించారు. ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని వివరించారు.

# పులివెందులలో హైటెన్షన్

## గాల్లో కాల్పులు జరిపిన పోలీసులు



**అమరావతి :** ఏపీలో స్థానిక ఎన్నికల సందర్భంగా పలు జిల్లాలో టెన్షన్‌వాతావరణం నెలకొంది. నామినేషన్ల సందర్భంగా గుంపులుగా వస్తున్న ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలను అదుపు చేయడంలో పోలీసులు నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా కూటమి పార్టీలు, వైసీపీనాయకుల మధ్య పచ్చని గడ్డి వేస్తే బగ్గు మనే విధంగా పరిస్థితులు నెలకొంటున్నాయి. కడప జిల్లా పులివెందుల లో నామినేషన్ వేసేందుకు వచ్చిన వైసీపీ కార్యకర్తలు పోలీసులపైకి రాళ్లు విసరడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. కడపలోని కాగితాలపెంట నామినేషన్ కేంద్రం వద్ద గాంధీనగర్ పాఠశాల వద్ద, రాజంపేటలో టీడీపీ, వైసీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వుకున్నారు. నాగరాజుపేట, సెయింట్ జోసెఫ్ నామినేషన్ కేంద్రాల్లో ఘర్షణ చోటు చేసుకుంది. రాయచోటిలో ఇరువర్గా ఘర్షణలో కారు ధ్వంసమయ్యింది. పలు ప్రాంతాల్లో వైసీపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తిరుపతిలో వైసీపీ మేయర్ అభ్యర్థివాసు యాదవ్ తరఫున నామినేషన్ వేసేందుకు వెళ్లిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యాన్ని టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. నామినేషన్ వెళ్లే ప్రజాప్రతినిధుల కు రక్షణ కల్పించకపోవడం పోలీసు యంత్రాంగం వైఫల్యమని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆరోపించారు.

# బలవంతంగా యువతిని ముద్దు పెట్టుకున్న వ్యక్తి తర్వాత ఏం జరిగిందంటే



**లక్నో:** బైక్‌పై వెళ్లేందుకు సిద్ధమవుతున్న యువతిని ఒక వ్యక్తి బలవంతంగా ముద్దుపెట్టుకున్నాడు. ప్రతిఘటించిన ఆమె అదుపు తప్పి బైక్ నుంచి కిందపడింది. ఆ వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. అయితే అదుపులోకి తీసుకున్న ఆ వ్యక్తిని పోలీసులు విడిచిపెట్టినట్లు యువతి పేరెంట్స్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 10న మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక యువతి బైక్‌పై వెళ్తున్నది. అయితే బరోలీ మార్కెట్ సమీపంలోని వీధి మలుపులో ఆ బైక్ అకస్మాత్తుగా ఆగిపోయింది. స్టార్ట్ చేసేందుకు ఆ యువతి ప్రయత్నిస్తుండగా ఒక వ్యక్తి వెనుక నుంచి వచ్చి ఆమెను పట్టుకున్నాడు. బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. ఆ యువతి తీవ్రంగా ప్రతిఘటించింది. ఈ నేపథ్యంలో అదుపుతప్పిన ఆమె బైక్‌తో పాటు కిందపడిపోయింది. ఆ వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, ఈ సంఘటన తర్వాత యువతి తల్లిదండ్రులు వెంటనే అత్యవసర హెల్ప్‌లైన్ ద్వారా పోలీసులను సంప్రదించారు. దీంతో వారు అక్కడకు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. నిందితుడిని గణేష్ శర్మ అలియాస్ గుడ్డుగా గుర్తించారు. అతడ్ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు పోలీసులు నిందితుడికి చలాన్ జారీ చేసి కొన్ని గంటల్లోనే విడుదల చేశారని యువతి కుటుంబ సభ్యులు ఆరోపించారు. అతడిపై పోక్సో చట్టం లేదా ఇతర సెక్షన్ల కింద ఎలాంటి కేసు నమోదు చేయలేదని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిందితుడ్ని తిరిగి అరెస్ట్ చేసినట్లు తెలుస్తున్నది. అలాగే నిర్లక్ష్యం వహించిన పోలీస్‌పై చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# హనుమంత వాహనంపై కోదండ రామునిగా శ్రీ మలయప్పస్వామి దర్శనం



**తిరుమల :** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తిరుమల ఘనంగా కొనసాగుతున్నాయి. ఆరో రోజు శనివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు హనుమంత వాహనంపై కోదండ రాముని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధనుస్సు, బాణం ధరించి, తన పరమభక్తుడైన హనుమంతునిపై ఊరేగు తూ భక్తులను కటాక్షించారు. వాహనం ముందు భక్తబృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. భగవద్భక్తులలో అగ్రగణ్యుడైన హనుమంతుడు శ్రీరామునిపై అచంచలమైన భక్తికి ప్రతీక. చతుర్వేద పండితుడు, అపార పరాక్రమశాలి అయిన ఆంజనేయునిపై శ్రీ మలయప్ప స్వామివారు విహరించడం భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. గురుశిష్యులైన శ్రీరాముడు, హనుమంతుడి దివ్య సంబంధాన్ని ఈ వాహనసేవ స్మరింపజేస్తుంది. ఈ వాహనసేవల్లో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు నరేష్ కుమార్, శాంతారామ్, రంగశ్రీ, జానకీ దేవి, సదాశివమ్, సీవీఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు.

# సీజీఎస్టీ రిటైర్డ్ కమిషనర్ కిడ్నాప్ గంటల్లోనే ఛేదించిన పోలీసులు



**హైదరాబాద్** సీజీఎస్టీ రిటైర్డ్ కమిషనర్ ఆనంద్ కుమార్ కిడ్నాప్ కేసు కలకలం రేపుతోంది. ఆయన భార్య ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు గంటల వ్యవధిలో కేసు ఛేదించారు. కిడ్నాప్ కేసులో మొత్తం 9 మందిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. నిందితుల్లో హైదరాబాద్‌కు చెందినవారు ముగ్గురు కాగా.. విశాఖకు చెందినవారు ఆరుగురున్నారు. ప్రాథమిక విచా రణలో ఆర్థిక లావాదేవీలే కిడ్నాప్ కారణమని పోలీసులు గుర్తించారు. పోలీసులు పూర్తిస్థాయి లో నిందితుల విచారణ కొనసాగిస్తున్నారు. కిడ్నాప్ ఎలా చేశారంటే..పీఎం పాలెం పోలీసుల వివరాల ప్రకారం.. సెంట్రల్ జీఎస్టీ విశాఖపట్నం ఆడిట్ కమిషనర్‌గా రెండేళ్ల పాటు పని చేసిన ఆనంద కుమార్ ఈ ఏడాది జులై 31న ఉద్యోగ విరమణ చేశారు. హైదరాబాద్‌లో స్థిర పడాలనే ఉద్దేశంతో సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్‌లో ఉన్న ఇంటిని ఖాళీ చేశారు. ఈ క్రమంలో ఆనందకుమార్ భార్య గురువారం హైదరాబాద్ వెళ్లగా.. ఆనందకుమార్ భీమిలి రోడ్డు లోని ఓ హోటల్‌లో బస చేశారు. శుక్రవారం మధ్యాహ్నం తన కారులో భోగాపురం ఎయిర్ పోర్టుకు బయలుదేరగా.. మార్గమధ్యలో ఐటీ సెజ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఆయన కారును అడ్డుకున్నారు. నిందితులు కొందరు ఆనందకుమార్‌ను అతని కారులోనే కిడ్నాప్ చేసి తీసుకెళ్లగా.. అతని గన్‌మెన్‌ను మరో కారు లో ఎక్కించుకుకెళ్లారు.

# ముంబై ఇండియన్స్‌కు మహేల జయవర్ధనే గుడ్‌బై!

**- పదేళ్ల అనుబంధానికి తెర.. మూడు ఐపీఎల్ టైటిళ్లు అందించిన కోచ్**



**ముంబై, అక్టోబర్ 17:** ఐపీఎల్‌లో ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ జట్టు ప్రధాన కోచ్ మహేల జయవర్ధనే తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ యాజమాన్యం శనివారం అధికారికంగా ప్రకటించింది. దీంతో జట్టుతో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుబంధానికి ముగింపు పలికినట్లయింది.జయవర్ధనే 2017 నుంచి 2022 వరకు తొలిసారి ప్రధాన కోచ్‌గా వ్యవహరించారు. ఆయన మార్గదర్శకత్వంలో ముంబై ఇండియన్స్ 2017, 2019, 2020 సంవత్సరాల్లో ఐపీఎల్ టైటిళ్లను గెలుచుకుంది. అనంతరం ఇతర బాధ్యతలు నిర్వహించిన ఆయన, 2025 సీజన్‌కు ముందు మళ్లీ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే 2025లో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ముంబై జట్టు, 2026 సీజన్‌లో తొమ్మిదో స్థానానికి పడిపోయింది.తన ప్రయాణానికి ముగింపు పలుకుతూ జయవర్ధనే, జట్టుతో కలిసి సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన నీతా అంబానీ, ఆకాష్ అంబానీలకు, ఆటగాళ్లకు, సహాయక సిబ్బందికి, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సీజన్లలో ముంబై ఇండియన్స్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# హాంకాంగ్ క్రికెట్ పోటీల నుంచి భువనేశ్వర్ కుమార్ తప్పుకోలు

- **భారత జట్టు సారథిగా కృనాల్ పాండ్యా**
- **భువనేశ్వర్ స్థానంలో కుల్వంత్ ఖేజ్రోలియా**

**క్రీడా విభాగం:** హాంకాంగ్ సిక్సెస్ క్రికెట్ పోటీలకు ముందు భారత జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. తొలుత జట్టుకు సారథిగా ఎంపికైన అనుభవజ్ఞుడైన వేగ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ఈ పోటీల నుంచి తప్పుకున్నాడు. భారత జాతీయ జట్టుకు ఎంపిక కావడంతో న్యూజిలాండ్ పర్యటనలో పాల్గొనాల్సి ఉండటమే ఇందుకు కారణం. దీంతో అతడి స్థానంలో కృనాల్ పాండ్యాకు భారత జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించారు. భువనేశ్వర్ స్థానంలో వేగ బౌలర్ కుల్వంత్ ఖేజ్రోలియాకు జట్టులో చోటు కల్పించారు. **జాతీయ జట్టుకు ఎంపిక కావడంతోనే..** అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు హాంకాంగ్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. తొలుత ఈ పోటీల కోసం ప్రకటించిన భారత జట్టుకు భువనేశ్వర్ కుమార్‌ను సారథిగా ఎంపిక చేశారు. అయితే న్యూజిలాండ్‌తో జరిగే అంతర్జాతీయ పొట్టి క్రికెట్ పోటీలకు భారత జట్టులో అతడికి చోటు దక్కింది. దీంతో రెండు పోటీల్లో పాల్గొనడం సాధ్యం కాకపోవడంతో హాంకాంగ్ సిక్సెస్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. **కృనాల్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు** భువనేశ్వర్ తప్పుకోవడంతో భారత జట్టు నాయకత్వ బాధ్యతలను ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యాకు అప్పగించారు. దేశవాళీ క్రికెట్‌తో పాటు భారత క్రికెట్ పోటీల్లోనూ అనుభవం ఉన్న కృనాల్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. తక్కువ ఓవర్లలోనే ఫలితం తేలే ఈ పోటీల్లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించడం కీలకం కానుంది. **భారత జట్టు ఇదే..** కృనాల్ పాండ్యా సారథ్యంలో భారత జట్టులో కుల్వంత్ ఖేజ్రోలియా, శశాంక్ సింగ్, రాహుల్ తెవాటియా, నితీశ్ రాణా, రాహుల్ త్రిపాఠి, టీ. నటరాజన్ ఉన్నారు. భువనేశ్వర్ స్థానంలో వచ్చిన కుల్వంత్ ఖేజ్రోలియా వేగ బౌలింగ్ విభాగంలో జట్టుకు అదనపు బలంగా నిలవనున్నాడు. ఈ పోటీల్లో ఒక్కో జట్టు తరఫున ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే మైదానంలో ఉంటారు. ఒక్కో ఇన్నింగ్స్‌లో ఆరు ఓవర్ల ఆట మాత్రమే ఉండటంతో బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడాల్సి ఉంటుంది. **భారత జట్టుపై అంచనాలు** హాంకాంగ్ సిక్సెస్ పోటీల్లో భారత జట్టు మెరుగైన ప్రదర్శన చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. అనుభవజ్ఞులైన ఆటగాళ్లు, దూకుడైన బ్యాటర్లతో కూడిన జట్టు ఈసారి బరిలోకి దిగుతోంది. సారథ్య మార్పు నేపథ్యంలో కృనాల్ పాండ్యా జట్టును ఎలా నడిపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. అక్టోబర్ 30న ప్రారంభం కానున్న ఈ పోటీల్లో భారత ఆటగాళ్లు ఏ మేరకు రాణిస్తారో చూడాలి.

# ‘ఇప్పటికీ నమ్మకం ఉంది’.. వైభవ్ సూర్యవంశీ ఆసక్తికర సందేశం!

**జట్టులో చోటు కోసం యువ సంచలనం ఎదురుచూపులు**

**అవకాశాలు రాకున్నా ఆత్మవిశ్వాసం కోల్పోని యువ ఆటగాడు.. అభిమానుల్లో ఆసక్తి**



**క్రీడా విభాగం:** భారత క్రికెట్‌లో యువ సంచలనంగా గుర్తింపు పొందిన వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లో నిలిచాడు. తన సామాజిక మాధ్యమ ఖాతాలో ‘స్టిల్ బిలీవింగ్’ (ఇప్పటికీ నమ్మకం ఉంది) అంటూ చేసిన పోస్ట్ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. జట్టులో తనకు అవకాశం దక్కుతుందనే ఆశతో ఎదురుచూస్తున్న ఈ యువ ఆటగాడి సందేశంపై అభిమానులు చర్చించుకుంటున్నారు.చిన్న వయసులోనే తన బ్యాటింగ్ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న వైభవ్ సూర్యవంశీ, భవిష్యత్తులో భారత క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదుగుతాడనే అంచనాలు ఉన్నాయి. దూకుడైన బ్యాటింగ్, వేగంగా పరుగులు సాధించే సామర్థ్యంతో అతడు క్రికెట్ వర్గాల దృష్టిని ఆకర్షించాడు. అయితే ప్రతిభ ఉన్నప్పటికీ జట్టులో స్థానం సంపాదించడం, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఆటగాడికీ కీలకమే.ప్రస్తుతం జట్టు ఎంపికలో చోటు దక్కకపోవడం వైభవ్‌కు ఎదురుచూపులను పెంచింది. ఈ నేపథ్యంలో అతడు చేసిన ‘ఇప్పటికీ నమ్మకం ఉంది’ అనే సందేశం ఆసక్తికరంగా మారింది. అవకాశాలు ఆలస్యమైనా తనపై తనకు నమ్మకం ఉంచుకోవాలనే భావన ఈ మాటల్లో కనిపిస్తోంది. అయితే ఈ పోస్ట్‌ను జట్టు ఎంపికపై అతడి అసంతృప్తిగా భావించడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. **ప్రతిభకు తగిన అవకాశం దక్కేనా?** క్రికెట్‌లో యువ ఆటగాళ్లకు అవకాశాలు రావడం ఎంత ముఖ్యమో, ఆ అవకాశాలను అందిపుచ్చుకోవడం కూడా అంతే ముఖ్యం. జట్టులో ఇప్పటికే స్థిరపడిన ఆటగాళ్లు ఉండటంతో కొత్తవారికి చోటు కల్పించే విషయంలో జట్టు యాజమాన్యం, కోచ్‌లు పలు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఆటగాడి ప్రస్తుత ఫామ్, జట్టు అవసరాలు, ప్రత్యర్థి జట్టు బలాబలాలు వంటి అంశాలు తుది జట్టు ఎంపికలో ప్రభావం చూపుతాయి.వైభవ్ సూర్యవంశీ విషయంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అతడికి అవకాశం దక్కితే తన ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. మరోవైపు, జట్టు సమతూకాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపికలు చేయాల్సి ఉంటుందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తుంటారు. **అభిమానుల్లో పెరుగుతున్న ఆసక్తి** వైభవ్ చేసిన చిన్న సందేశం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటన్నది స్పష్టంగా తెలియకపోయినా, అతడి భవిష్యత్తుపై అభిమానుల్లో ఆసక్తి మాత్రం పెరిగింది. యువ ఆటగాళ్ల ప్రయాణంలో ఒడిదుడుకులు సహజమని, ఓర్పు, సాధన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయాలు సాధించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రతిభకు గుర్తింపు రావడానికి కొన్నిసార్లు సమయం పట్టవచ్చు. అలాంటి సందర్భాల్లో నిరాశకు లోనుకాకుండా కష్టపడటం ఆటగాళ్లకు ఎంతో అవసరం. వైభవ్ సూర్యవంశీ కూడా తన ఆటపై దృష్టి సారించి, భవిష్యత్తులో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# భారత్ - వెస్టిండీస్ చివరి పోరుపై వర్షం నీడ!

**- నిర్ణయాత్మక పోరుకు వరుణుడి ఆటంకం.. అభిమానుల్లో ఉత్కంఠ**



**బెంగళూరు:** భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరగనున్న ఐదో, చివరి ట్వంటీ-20 క్రికెట్ పోరుపై వర్షం ముప్పు పొంచి ఉంది. ఐదు మ్యాచ్‌ల పోటీలో ఇరు జట్లు రెండేసి విజయాలతో సమంగా నిలవడంతో చివరి పోరు కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు పోటీల శ్రేణిని సొంతం చేసుకోనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే వాతావరణం అనుకూలించకపోతే ఇరు జట్ల విజయావకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. **సాయంత్రం వర్షం కురిసే సూచనలు** బెంగళూరులోని చిన్నస్వామి మైదానంలో జరగనున్న ఈ పోరుకు వర్షం అడ్డంకిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఆకాశం మేఘావృతమై ఉండటంతోపాటు, సాయంత్రం వేళ జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి. వర్షం కురిస్తే నాణేల టాస్ ఆలస్యం కావచ్చు. ఆట ప్రారంభమైన తర్వాత వర్షం పడితే కొంతసేపు నిలిపివేయాల్సి రావచ్చు. పరిస్థితులను బట్టి నిర్ణీత ఆట సమయాన్ని తగ్గించే అవకాశమూ ఉంటుంది. **ఇరు జట్లకు చావోరేవో!** ఇప్పటికే జరిగిన నాలుగు పోరుల్లో భారత్, వెస్టిండీస్ జట్లు చెరో రెండు విజయాలు సాధించాయి. దీంతో చివరి మ్యాచ్‌లో గెలిచే జట్టుకే పోటీల శ్రేణి దక్కనుంది. భారత జట్టు స్వదేశంలో విజయంతో ముగించాలని భావిస్తుండగా, వెస్టిండీస్ జట్టు కూడా సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. బ్యాటర్లు వేగంగా పరుగులు సాధించడం, బౌలర్లు ప్రత్యర్థిని కట్టడి చేయడం ఈ పోరులో కీలకం కానుంది. **మ్యాచ్ రద్దయితే ఏం జరుగుతుంది?** వర్షం కారణంగా ఆట నిర్వహించడం సాధ్యం కాకపోతే, నిర్ణీత పోటీ నిబంధనల ప్రకారం ఫలితాన్ని నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో ఫలితం తేలకపోతే ఇరు జట్లు సమంగా నిలిచే అవకాశం ఉంది. అయితే వర్షం పడినంత మాత్రాన మ్యాచ్ రద్దవుతుందని చెప్పలేం. వర్షం ఆగిన తర్వాత మైదానం ఆటకు అనుకూలంగా ఉంటే, నిర్ణీత సమయాన్ని తగ్గించి పోటీని నిర్వహించవచ్చు. **అభిమానుల ఆశలపై వరుణుడి ప్రభావం** ఇరు జట్ల మధ్య హోరాహోరీగా సాగిన పోటీలకు చివరి మ్యాచ్ ఉత్కంఠభరిత ముగింపు ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు. వర్షం ఆటకు అంతరాయం కలిగించకుండా ఉంటే పూర్తిస్థాయి పోటీని వీక్షించే అవకాశం ఉంటుంది. వరుణుడు సహకరిస్తాడా? భారత్ విజయం సాధిస్తుందా? లేక వెస్టిండీస్ జట్టు పైచేయి సాధిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# కుల్‌దీప్‌ను వదులుకోవడం ఢిల్లీకి నష్టమేనా?

**ఢిల్లీ జట్టు నిర్ణయాలపై ఆకాశ్ చోప్రా ప్రశ్నలు**

**ఆటగాళ్ల మార్పిడితో లక్నోకే ఎక్కువ ప్రయోజనమా?**

**క్రీడా విభాగం:** వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ క్రికెట్ పోటీలకు ముందే ఢిల్లీ జట్టు ఆటగాళ్ల మార్పిడి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను లక్నో జట్టుకు పంపించడం, రిషభ్ పంత్ విషయంలో తీసుకున్న నిర్ణయాలపై మాజీ భారత క్రికెటర్ ఆకాశ్ చోప్రా పలు ప్రశ్నలు లేవనెత్తాడు. ఆటగాళ్ల మార్పిడి వల్ల ఢిల్లీ కంటే లక్నో జట్టుకే ఎక్కువ ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. **కుల్‌దీప్ లేని లోటును ఎలా భర్తీ చేస్తారు?** భారత జట్టులో కీలక మణికట్టు మాయగాడిగా గుర్తింపు పొందిన కుల్‌దీప్ యాదవ్ సేవలను కోల్పోవడం ఢిల్లీకి పెద్ద లోటు కావచ్చని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రత్యర్థి బ్యాటర్లను తన బంతులతో ఇబ్బంది పెట్టగల సామర్థ్యం కుల్‌దీప్‌కు ఉందని పేర్కొన్నాడు. అతడి స్థానంలో అదే స్థాయి ప్రదర్శన చేయగల మరో స్పిన్నర్‌ను తీసుకోవడం అంత సులభం కాదని తెలిపాడు.రిషభ్ పంత్ ప్రతిభావంతుడైన బ్యాటర్ అయినప్పటికీ, అతడి రాకతో జట్టుకు ఎంతవరకు ప్రయోజనం కలుగుతుందో పరిశీలించాల్సిన అవసరం ఉందని చోప్రా అభిప్రాయపడ్డాడు. జట్టు కూర్పు, ఆటగాళ్ల స్థానాలు, ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు. **నటరాజన్ మార్పిడిపైనా సందేహాలు** వేగ బౌలర్ టీ. నటరాజన్‌ను హైదరాబాద్ జట్టుకు పంపించి, స్పిన్నర్ జీషాన్ అన్సారీని ఢిల్లీ జట్టులోకి తీసుకోవడంపైనా చోప్రా ప్రశ్నలు లేవనెత్తాడు. కుల్‌దీప్ వెళ్లిపోయిన నేపథ్యంలో స్పిన్ విభాగాన్ని మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. జట్టులో ఇప్పటికే అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్ వంటి స్పిన్నర్లు ఉన్నప్పటికీ, కొత్తగా వచ్చిన ఆటగాళ్లు ఎంతవరకు రాణిస్తారన్నది కీలకమని తెలిపాడు. **ఢిల్లీ జట్టు కూర్పుపై చర్చ** గత కొన్ని సీజన్లలో ఆశించిన విజయాలు సాధించలేకపోయిన ఢిల్లీ జట్టు, వచ్చే పోటీల కోసం మార్పులు చేపడుతోంది. జట్టులోకి కొత్త ఆటగాళ్లను తీసుకోవడంతో పాటు, కోచింగ్ విభాగంలోనూ మార్పులు చేస్తోంది. అయితే ఆటగాళ్ల మార్పిడి ద్వారా జట్టు బలపడిందా? లేక కీలక ఆటగాళ్లను కోల్పోయిందా? అన్నది వచ్చే పోటీల్లోనే తేలనుంది. **వేలంపాటపై ఆసక్తి** వచ్చే ఏడాది పోటీలకు ముందు జరగనున్న ఆటగాళ్ల వేలంపాట ఢిల్లీ జట్టుకు కీలకం కానుంది. బ్యాటింగ్, స్పిన్ బౌలింగ్, వేగ బౌలింగ్ విభాగాల్లో అవసరమైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. సరైన ఆటగాళ్లను తీసుకుంటే కుల్‌దీప్ లోటును కొంతవరకు భర్తీ చేసే అవకాశం ఉంటుంది.మొత్తంగా ఢిల్లీ జట్టు తీసుకున్న నిర్ణయాలపై ఆకాశ్ చోప్రా వ్యక్తం చేసిన అభిప్రాయాలు క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రిషభ్ పంత్ రాకతో జట్టు ఎంతవరకు బలపడుతుంది? కుల్‌దీప్ లేని లోటును ఎలా అధిగమిస్తుంది? అన్నది వచ్చే పోటీల్లో ఆసక్తికరంగా మారనుంది.



## రెండు మూడు సినిమాలతో కనిపించకుండా మాయం అయ్యింది.



తెలుగు సినీ పరిశ్రమలో కొంతమంది నటీనటులు తమ అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అయితే వరుసగా సినిమాలు చేసినప్పటికీ, కొంతకాలం తర్వాత వెండితెరకు దూరమవుతుంటారు. అలాంటి నటీమణుల్లో ఒకరు సలోని. ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను తన అందంతో, నటనతో ఆకట్టుకున్న ఈ భామ.. ముఖ్యంగా సునీల్ హీరోగా నటించిన మర్యాద రామన్న సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అప్పట్లో ఆమెను చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఆమె ఎలా ఉందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమెడియన్‌గా తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్.. ఆ తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆయన హీరోగా నటించిన అందాల రాముడు మంచి గుర్తింపు తెచ్చిపెట్టగా, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన మర్యాద రామన్న ఆయన కెరీర్‌లో మరో కీలక చిత్రంగా నిలిచింది. 2010లో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాధారణ కథకు భిన్నమైన నేపథ్యం, ఆసక్తికరమైన కథనం, కామెడీతో పాటు ఉత్కంఠను కలగలిపిన తీరు ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా

## జైలర్ 2 బాక్సాఫీస్ సునామీ.. రజినీకాంత్ తొలి రోజు కలెక్షన్స్ రికార్డులు బద్దలు..




సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన సంచలన విజయం సాధించిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన లేటెస్ట్ మూవీ 'జైలర్ 2' (జ్ఞుఅశ్రీవతీ 2). ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంపై టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ క్రమంలో అక్టోబర్ 15న ఈ చిత్రం అడియన్స్ ముందుకు వచ్చింది.
తాజాగా ఈ సినిమా మొదటి రోజు బాక్సాఫీస్ కలెక్షన్లకు సంబంధించిన అంచనాలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. రజినీకాంత్ నటనతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలోని 'కూలీ' చిత్రం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 151 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి అప్పట్లో సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే, ఇప్పుడు 'జైలర్ 2' సినిమా ఆ రికార్డును అధిగమించింది. మొదటి భాగం ఇచ్చిన హైప్ కారణంగా, సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి.మొదటి భాగంలో టైగర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజినీకాంత్ చూపించిన మాస్ యాక్షన్ , అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాను వేరే లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఇప్పుడు 'జైలర్ 2' చిత్రంలో మరింత పవర్‌ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్, హై-వోల్టేజ్ డ్రామా ఉండనున్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదలైన మొదటి రోజే వంద కోట్ల క్లబ్‌లో చేరడంతో పాటు, ప్రీ-సేల్స్ ద్వారా సరికొత్త సంచలనాలు సృష్టించడానికి ఈ చిత్రం సిద్ధమవుతోంది.
నివేదికల ప్రకారం ఈ సినిమా తొలిరోజే రూ. 100 కోట్లకు పైగా వసూలు చేస్తుందని సినీ పరిశ్రమ నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రజినీకాంత్ మరోసారి తన స్టామినా ఏంటో నిరూపించనున్నారు.ఈ వసూళ్లపై క్లారిటీ రావాలంటే నిర్మాణ సంస్థ అయిన సన్ పిక్చర్స్ చేసిన ప్రకటనలోనే ఉంది. రజినీకాంత్ గత చిత్రం 'కూలీ'ని కూడా సన్ పిక్చర్స్ నిర్మించిందన్నది గమనార్హం.

## నవరసాలు పండిస్తున్న ఆ కంటెస్టెంట్.



అంచనాలకు తగ్గట్టుగానే బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా, ఆసక్తికరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా ఐదు వారాలు కంప్లీట్ చేసుకుంది. ఇక ఆరోవారం కూడా దాదాపు ఎండింగ్ కు వచ్చేసింది. ఇక మొదటి వారంలో చైత్ర, చరణ్ ఎలిమినేట్ అయ్యారు. అయితే వీరిలో చరణ్ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేశారను. మూడవ వారం ఎలిమినేషన్ లేకపోయినా వైల్డ్ కార్డు ద్వారా అదే వారం హౌస్ లోకి అడుగుపెట్టిన మిథిలేష్ రెడ్డి బిగ్ బాస్ ఇచ్చిన రూ. 15 లక్షల క్యాష్ ప్రైజ్ తీసుకొని బయటకు వెళ్లిపోయాడు. ఇక నాలుగవ వారం సృష్టి ఎలిమినేట్ కాగా, ఐదవ వారం చరణ్, అపూర్వ ఇద్దరూ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. ఇక ఆరోవారం ఎలిమినేట్ అవుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. మరోవైపు బిగ్ బాస్ టాప్- 5 కంటెస్టెంట్స్ ఎవరు? కప్పు ఎవరు గెలుస్తారు? అన్న విషయాలపై చాలా మంది తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బిగ్ బాస్ సీజన్ 2 విన్నర్ కౌశల్ మండా బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 విన్నర్ ఎవరన్నదానిపై ఒక వీడియో రిలీజ్ చేశాడు.
ఈ వీడియోలో మాట్లాడిన కౌశల్ ఇప్పుడే బిగ్ బాస్ తెలుగు సీజన్ 110 విన్నర్ ఎవరో గెస్ చేయడం చాలా కష్టతరమైన విషయం అని తెలిపారు. ఎందుకంటే ఆడియన్స్ ఎప్పుడు ఎవరికీ ఎలా కనెక్ట్ అవుతారో ఎవరికి తెలియదని తెలిపారు. అయితే మనం ఏదైనా ఒక వీడియో చేస్తే ఆ వీడియో కింద వచ్చే కామెంట్ల ద్వారా మాత్రం మనం టాప్ ఫైవ్ కంటెస్టెంట్లను గెస్ చేయవచ్చని కౌశల్ అంచనా వేశాడు. ఇటీవల తాను పెట్టిన ఒక వీడియో కింద దాదాపు ఒక వెయ్యి వరకు త్రిగుణ్, రోహిత్ గురించే కామెంట్లు వచ్చాయని రోహిత్ వెల్లడించాడు. 'నా అభిప్రాయం ప్రకారం టాప్ 5 కంటెస్టెంట్లుగా త్రిగుణ్, రోహిత్ ఉంటారు. హౌస్ లో కంటెస్టెంట్ గా కొనసాగుతున్న త్రిగుణ్ ప్రస్తుతం నవరసాలు పండిస్తూ తనదైన శైలిలోనే దూసుకుపోతున్నాడు. ఇక కామన్ మ్యాన్ క్యాటగిరిలో భాగంగా హౌస్ లోకి అడుగు పెట్టిన రోహిత్ కూడా టాప్ 5 కంటెస్టెంట్లలో ఒకరుగా ఉంటాడు. అయితే రోహిత్ ఇటీవల ఓ లవ్ ట్రాక్ కారణంగా కాస్త లవ్ లో ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యారేమననిపిస్తోంది. తన సోషల్ లైఫ్ ని కాస్త బ్యాలెన్స్ చేసుకొని గేమ్ మీద కాన్సన్ట్రేషన్ చేస్తే రోహిత్ టాప్ ఫైవ్ లో కచ్చితంగా ఉంటాడు.

## ఎలాంటి డైట్ లేదు.. ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం అదే



బాలనటిగా సినీరంగ ప్రవేశం చేసి, ఆ తర్వాత సౌత్ ఇండియన్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న అందాల తార హన్సిక మోత్వానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో 'శాకా లకా బూమ్ బూమ్' సీరియల్ తో పాటు తెలుగు, తమిళ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన హన్సిక, ప్రస్తుతం 34 ఏళ్ల వయసులోనూ అంతే అందంగా, ఫిట్‌గా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే ఆమె అంత ఫిట్‌గా ఉండటానికి ఎలాంటి కఠినమైన డైట్ లేదా వర్కౌట్లు ఫాలో అవుతుందనే విషయంపై తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్స్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాధారణంగా నటీమణులు అంటే కఠినమైన డైట్ చార్ట్స్, గంటల తరబడి జిమ్‌లో కసరత్తులు చేస్తుంటారని భావిస్తారు. కానీ హన్సిక మోత్వానీ మాత్రం తాను ఎలాంటి స్ట్రిక్ట్ డైట్ ఫాలో కానని స్పష్టం చేశారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ రహస్యాన్ని పంచుకుంటూ.. తాను ఫిట్‌గా ఉండటానికి ప్రధానంగా 'పిలేట్స్' వర్కౌట్ ఎక్కువగా చేస్తానని తెలిపారు. శరీరాన్ని వంచడం, ఫ్లెక్సిబిలిటీ పెంచుకోవడం , కోర్ స్ట్రెంత్ కోసం పిలేట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.సాంప్రదాయకంగా జిమ్‌లో చేసే హెవీ వెయిట్ లిఫ్టింగ్ కంటే తన సొంత శరీర బరువుతో చేసే వర్కౌట్లకే హన్సిక ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఉదయాన్నే నిద్రలేచి జిమ్‌కి జాగింగ్ చేస్తూ వెళ్లడం ఆమె దినచర్యలో భాగం. జిమ్‌లో బరువులు ఎత్తడం తనకు బోర్ కొడుతుందని, అందుకే బాడీ వెయిట్ ఎక్సర్‌సైజెస్‌తో పాటు స్విమ్మింగ్, సైక్లింగ్, యోగా వంటి వాటిని తన రొటీన్‌లో చేర్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఒత్తిడి దూరమవుతుందని ఆమె వెల్లడించారు.

## అప్పట్లో ఊపేసింది.. ఇప్పుడు కనిపించకుండా మాయం అయ్యింది



తెలుగు సినీ పరిశ్రమలో కొందరు హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసినా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటారు. అందం, అభినయంతో పాటు తెరపై తమదైన ముద్ర వేస్తారు. అలాంటి నటీమణుల్లో ఒకరు కామ్నా జెత్మలానీ. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో సందడి చేసిన ఈ బ్యూటీ.. గోపీచంద్ హీరోగా నటించిన 'రణం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. అయితే కొంతకాలం పాటు సినిమాల్లో కనిపించిన ఆమె.. ఆ తర్వాత అనూహ్యంగా వెండితెరకు దూరమయ్యారు. ఇంతకీ ఇప్పుడు ఆమె ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో గోపీచంద్ సరసన కామ్నా జెత్మలానీ హీరోయిన్‌గా నటించారు. తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకర్షించిన ఆమెకు ఈ చిత్రం మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ సినిమా తర్వాత కామ్నా పేరు టాలీవుడ్‌లో బాగానే వినిపించింది. అయితే 'రణం' మాత్రమే కాకుండా ఇతర తెలుగు సినిమాల్లోనూ ఆమె నటించారు. అల్లరి నరేష్‌తో కలిసి 'బెండప్పారావు ఆర్.ఎం.పి.' సినిమాలోనూ కనిపించారు. గోపీచంద్ కెరీర్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చిత్రాల్లో 'రణం' ఒకటి. అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా

## అమ్మాయి, అబ్బాయి ఎవరైనా సరే నచ్చితే పెళ్లి చేసుకుంటా.



తెలుగు ప్రేక్షకులకు నటి స్నిగ్ధ నయని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తనదైన నటనతో, విభిన్నమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె.. సినిమాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా ప్యాంట్, షర్ట్ వేసుకొని మగరాయుడిలా కనిపిస్తూ తనదైన శైలిలో నటించి మెప్పించారు. అయితే ఇటీవల ఆమెకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో ఆమె ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా కనిపించడంతో నెటిజన్లు రకరకాలుగా చర్చించుకున్నారు. తాజాగా ఈ వీడియోపై స్నిగ్ధ స్పందిస్తూ అసలు విషయం వెల్లడించారు. స్నిగ్ధ నయని అలా మొదలైంది సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత మేం వయసుకు వచ్చాం, దమ్ము, ప్రేమ ఇష్క్ కాదల్, 'చందమామ కథలు', 'టైగర్', 'కళ్యాణ వైభోగమే, ఓ బేబీ వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. తనకు వచ్చిన పాత్రల్లో ప్రత్యేకత చూపిస్తూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా, సింగర్‌గా పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.ఇటీవల స్నిగ్ధ నయని ఓ అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆమె నిజంగానే పెళ్లి చేసుకున్నారా? అంటూ చాలామంది ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, ఆ వీడియో వెనుక ఉన్న అసలు విషయాన్ని వివరించారు. చిన్న చిన్న గొడవలకే ప్రేమలో ఉన్నవారు విడిపోతున్నారని, అలా చేయకుండా మంచి